VASANTH KUMAR
Director
QUALITY SERVICE SINCE 1997
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
AAERI MEMBER QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com



# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
సంపుటి: 3 సంచిక: 308, పేజీలు - 08
సోమవారం, ఫిబ్రవరి 19, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



MAHESH KUMAR KOVURY CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA




## తెలంగాణ బాపుగా కేసీఆర్‌కు
# కొత్త ఇమేజ్
### - బీఆర్ఎస్ ప్రయత్నం ఫలిస్తుందా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాజకీయాల్లో సెంటిమెంట్ అనేది అద్భుతమైన ఆయుధం అధికారాన్ని ఇట్టే తెచ్చి పెడుతుంది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితిగా మారిన భారత రాష్ట్ర సమితి నేతలకు ప్రత్యేకమైన అనుభవం ఉంది. అయితే ఆ విషయంలోనే వారు తప్పటడుగులు వేశారన్న అభిప్రాయాలు కూడా ఉన్నాయి. ఆ విషయం పక్కన పెడితే తెలంగాణ ప్రజలు కేసీఆర్ ను ప్రత్యేకమైన వ్యక్తిగా గుర్తుంచుకోవాలన్న మిషన్ ను బీఆర్ఎస్ ప్రారంభించింది. ఆయనను తెలంగాణ బాపుగా ప్రసిద్ధి చేసేందుకు పుట్టిన రోజు వేడుకల కేంద్రంగా ప్రయత్నాలు ప్రారంభించింది.

### తెలంగాణ తెచ్చిన నేతగా ప్రత్యేక గౌరవం పొందాలనుకుంటున్న కేసీఆర్

బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాతిపిత బాపూ అంటూ సరికొత్త ప్రచారాన్ని ప్రారంభించారు తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదినం సందర్భంగా శనివారం ఆయన నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ జాతిపిత బాపూ పేరిట సరికొత్త ప్రచారం సాగించారు. తెలంగాణలో ఓటమి పాలవడంతోపాటు అధికార కాంగ్రెస్ పార్టీ నేతల నుంచి కాళేశ్వరం నుంచి కృష్ణ జలాల వరకు విమర్శల వర్షం కురుస్తున్న నేపథ్యంలో కేసీఆర్ ప్రతిష్ఠ పెంచేందుకు బీఆర్ఎస్ నాయకులు బాపూ ప్రచారంతో ముందుకు వెళుతున్నారు. తెలంగాణ సిద్ధించిన పదేళ్ల తర్వాత కూడా మళ్లీ తాజాగా తెలంగాణ సెంటిమెంటును

6లో

## ప్రధాని అభ్యర్థిని
# ఎన్నుకున్న బీజేపీ
### - జాతీయ కార్యవర్గ భేటీలో ఎన్నుకున్న కార్యవర్గం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికల గడువు సమీపించి ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్రంలో అధికారంలో భారతీయ జనత పార్టీ కీలక సమావేశాన్ని నిర్వహించింది. ఈ ఎన్నికల్లో భారీ విజయం సాధించడమే లక్ష్యంగా పెట్టుకుంది. దీన్ని సాధించడానికి అవసరమైన అజెండాను ఖరారు చేస్తోంది. దేశ రాజధానిలోని భారత్ మండప్ వేదికగా జరుగుతున్న బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో అన్ని రాష్ట్రాల కార్యదర్శులు, పదాధికారులు పాల్గొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, వివిధ

6లో

## వారి నిర్ణయాలను, అనుభవాలను
# ముందుకు తీసుకెళ్తాం

- చంద్రబాబు, వైఎస్సార్, కేసీఆర్‌లపై రేవంత్ ప్రశంసలు
- హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేశారని కితాబు
- రాజకీయాలకు తావులేకుండా నగరాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడి





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరాన్ని మాజీ ముఖ్యమంత్రులు చంద్రబాబు, వైఎస్సార్, కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ముప్పై ఏళ్లుగా హైదరాబాద్ నగరం అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా వారు తీసుకున్న నిర్ణయాలు, అనుభవాలను తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. నానక్‌రాంగూడలో నిర్మించిన ఫైర్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ కమాండ్ కంట్రోల్ రూంను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన సీఎం హైదరాబాద్‌కు ముందుగా ఔటర్ రింగ్

6లో

## మేడారం జాతరలో
# అన్నీ స్మార్ట్ సేవలే



**ములుగు (ప్రశ్న న్యూస్)** 2024 మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఒక స్పెషల్ గా చెప్పవచ్చు. ఆదివాసి గిరిజన జాతరలో ఈసారి కొత్త ఆవిష్కరణలకు వేదికైంది. మేడారం భక్తుల సౌకర్యం కోసం స్మార్ట్ సేవలు ఆవిష్కరించింది. భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకోవడం ఒకటైతే వనదేవతల ప్రసాదాన్ని స్వీకరించడానికి ఆన్ లైన్ సేవలకు శ్రీకారం చుట్టింది. ములుగు జిల్లా మేడారంలో నాలుగు రోజుల పాటు జరిగే ఆదివాసి గిరిజన జాతరకు దేశ నలుమూలల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలివస్తారు. ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జాతర

6లో

## జనం మళ్లీ చొక్కాలు మడతేసి,
# చంద్రబాబు కుర్చీ మడతపెట్టాలి

- రాప్తాడులో వైసీపీ సిద్ధం బహిరంగసభ
- భారీగా తరలివచ్చిన వైసీపీ కార్యకర్తలు, అభిమానులు
- పంచులు, సెటైర్లతో స్పీచ్ అదరగొట్టిన జగన్





**అనంతపురం (ప్రశ్న న్యూస్)** అనంతపురం జిల్లా రాప్తాడు సిద్ధం సభలో సీఎం జగన్ పంచుల వర్షం కురిపించారు. భారీగా తరలివచ్చిన అశేష ప్రజానీకాన్ని తన స్పీచ్‌తో ఉర్రూతలూగించారు. ఐదేళ్ల క్రితమే ఏపీ జనం చొక్కా మడతేసి టీడీపికి 23 సీట్లు ఇచ్చారన్న జగన్ మరోసారి చొక్కా మడతపెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. దేవుడు ఒక్కసారి ఆశీర్వదిస్తేనే ఇంత మంచి చేశామన్న జగన్ ఇక రెండు, మూడోసారి గెలిపిస్తే ఇంకెంత మంచి చేస్తామో ఆలోచించాలన్నారు. 75 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు పదవుల్లో ప్రాధాన్యతనిచ్చామనీ 57 నెలల కాలంలోనే 2 లక్షల 13 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. సంక్షేమ

6లో

# డ్వాక్రా మహిళలకు సర్కారు శుభవార్త




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా నిలిపివేసిన డ్వాక్రా మహిళలకు రుణాలను తిరిగి ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం తెలిపారు. భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన పాలక మండలి సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తోపాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు జిల్లాల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజనుల అభివృద్ధి కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. గత నాలుగేళ్లుగా ఐటీడీఏలో పాలక మండలి సమావేశం జరగలేదన్నారు. ఇక ఇప్పటి నుంచి ప్రతి 3 నెలలకు ఒకసారి సమావేశం నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం సాక్షిగా డ్వాక్రా మహిళలకు తీపి కబురు చెబుతున్నామన్నారు భట్టి విక్రమార్క. ఇప్పటికే మహిళలకు పెద్ద పీట వేసి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఇందిరా కాంతి పథకం కింద త్వరలో డ్వాక్రా మహిళలందరికీ వడ్డీ లేని రుణాలు అందిస్తామని చెప్పారు. మరోవైపు, పాఠశాలలో మధ్యాహ్న భోజనం, వంట కార్మికులకు, ఆశా కార్యకర్తలకు చాలా కాలంగా సమయానికి వేతనాలు పడటం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. వీటన్నింటిపై అధికారులతో చర్చించి పరిష్కరిస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.

6లో

## నేను రెడీ..
# నీకు దమ్ముంటే తేల్చుకుందాం రా

- సీఎం జగన్ విమర్శలకు చంద్రబాబు స్ట్రాంగ్ కౌంటర్
- నేను రెడీ, దమ్ముంటే చర్చకు రా అంటూ సవాల్
- ఫ్యాన్ రెక్కలు విరిచేయడానికి జనం సిద్ధమన్న చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** సీఎం జగన్ మీద టీడీపీ అధినేత చంద్రబాబు ఓ రేంజులో ఫైరయ్యారు. అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతున్నారన్న చంద్రబాబు అందులో అన్ని అశుద్ధపు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాప్తాడు సభలో జగన్ చేసిన విమర్శలపై చంద్రబాబు కౌంటర్ ఇచ్చారు. రాప్తాడు సభ వేదికగా సీఎం జగన్ విసిరిన ఛాలెంజ్ మీద స్పందించిన చంద్రబాబు వైసీపీ అరాచక, విధ్వంసక పాలనపై జగన్‌తో తాను చర్చకు సిద్ధమన్నారు. బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు మాని దమ్ముంటే బహిరంగ చర్చకు జగన్ సిద్ధమా అంటూ ప్రశ్నించారు. ఏ అంశం మీద అయినా, ఏ రోజైనా, ఎక్కడైనా తాను చర్చకు రెడీనని చర్చకు వచ్చే దమ్ము జగన్‌కి ఉందా అంటూ ప్రశ్నించారు. ఇక 2019 ఎన్నికలే ప్రజలు జగన్‌కి ఇచ్చిన ఆఖరి అవకాశమని చంద్రబాబు అన్నారు. ఆ ఒక్క ఛాన్సే ఆఖరి ఛాన్స్ అంటూ సెటైర్లు వేశారు. వచ్చే ఎన్నికల్లో ఏపీ ఓటర్లు ఫ్యాన్ రెక్కలు విరిచేస్తారని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజల కసి, ఆలోచన అర్థమైన జగన్ ప్రజలను ఏమార్చే పనిలో ఉన్నారంటూ విమర్శించారు. ఓటమి భయంతోనే ఇంఛార్జిల బదిలీలు అంటూ నాటకాలు ఆడుతున్నారన్నారు. 77 మందిని జగన్ మడతపెట్టారన్న చంద్రబాబు మిగిలిన వారిని ఏపీ ఓటర్లు వచ్చే 50 రోజుల్లో మడతపెడతారని ఎద్దేవా చేశారు. రూ.10 ఇచ్చి రూ.100 దోచుకున్న జగన్ సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇక రాప్తాడు సభలో సీఎం జగన్ విపక్షాలపై పంచులతో విరుచుకుపడ్డారు. సైకిల్ ఇంటి బయట ఉండాలి, తాగేసిన గ్లాస్ సింకులో ఉండాలి మన ఫ్యాన్ ఎప్పుడూ ఇంట్లో ఉండాలంటూ సీఎం జగన్ పంచులేశారు. ఈ నేపథ్యంలో జగన్ ప్రసంగానికి కౌంటర్ వేసిన చంద్రబాబు ఫ్యాన్ రెక్కలు విరిచేయడానికి జనం సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఏ మూల చూసిన అభివృద్ధి కాదు విధ్వంసం కనిపిస్తోందన్న చంద్రబాబు ఏ ఊరుకెళ్లినా జగన్ ఐదేళ్ల విధ్వంస పాలనతో నష్టపోయిన ప్రజలు కనిపిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికలు పెత్తందారుడైన జగన్‌కు ప్రజలకు మధ్య జరిగే యుద్ధంగా అభివర్ణించారు.

6లో

## బీజేపీ మూడోసారి గెలిస్తే..
# రాజ్యాంగం మార్చటం ఖాయం
### - సీపీఐ నారాయణ సంచలనం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీజేపీ మూడోసారి గెలిస్తే ప్రస్తుతమున్న భారత రాగ్యాంజాన్ని మార్చటం ఖాయమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశానికి ప్రథమ శత్రువులు బీజేపీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హెూం మంత్రి అమిత్ షా అని దుయ్యబట్టారు. విభజన హామీలు నెరవేర్చకుండా అటు తెలంగాణకు, ప్రత్యేక హెూదా ఇవ్వకుండా ఇటు ఏపీకి తీవ్ర అన్యాయం చేశారని నారాయణ మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతుల సమస్యలు గాలికి వదిలేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పంటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో రైతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ సర్కారు దేశం సంక్షేమాన్ని పక్కన పెట్టి తమ స్నేహితులైన అదానీ, అంబానీల సంక్షేమం కోసమే పని చేస్తోందని నారాయణ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అయోధ్య రాముడి పేరుతో లబ్ధి పొందాలని మోదీ చూస్తున్నాడని చెప్పుకొచ్చారు. కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే దేశ రాజ్యాంగాన్ని మార్చే అవకాశాలు ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు నారాయణ.

6లో

## సీఎం రేవంత్‌కు చేతనైతే కొడంగల్‌కు
# మెడికల్ కాలేజ్ తేవాలి
### - సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీని గిల్లితే రాష్ట్రంలో బీజేపీ నేతలకు నొప్పి లేస్తున్నదంటూ తెలంగాణ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. మొన్నటివరకూ బీఆర్ఎస్, మాజీ సీఎం కేసీఆర్ మీద బురదజల్లిన బీజేపీ నేతలు ఇప్పుడు కాంగ్రెస్ ను హామీల విషయంలో ఎందుకు ప్రశ్నించడం లేదని నిరంజన్ రెడ్డి నిలదీశారు. తెలంగాణ భవన్ లో మీడియాతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ కార్పోరేషన్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడారు. ఆలేరు మెడికల్ కాలేజీని కొడంగల్ కు తరలించడం కాదని, సీఎం రేవంత్ రెడ్డికి చేతనైతే కొత్త మెడికల్ కళాశాల కొడంగల్ లో ఏర్పాటు చేయాలని సవాల్ విసిరారు. ఉచిత బస్సు తప్ప 72 రోజులలో కొత్తగా రాష్ట్రంలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో సమస్యలు, హామీలకు పరిష్కారం దొరకలేదని, కనీసం ప్రత్యామ్నాయం కూడా దొరకని పరిస్థితి

6లో

## వాణి పాఠశాల విద్యార్థుల విహారయాత్ర




మంథని (ప్రశ్న న్యూస్ ) సెంటినరీ కాలనీలోని వాణి సెకండరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఆదివారం విహారయాత్రకు వెళ్లారు. ట్రినిటీ విద్యాసంస్థల కరస్పాండెంట్ దాసరి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థి,విద్యార్థులు రెండు బస్సులలో హైదరాబాద్ కు తరలి వెళ్లారు. వండర్ లా కు వెళ్లడంతోపాటు, సచివాలయం, బిర్లా మందిర్,అంబేద్కర్ విగ్రహం,పార్కు ను సందర్శించారు. 6,7,8,9 వ తరగతి విద్యార్థులను సందర్శనకు తీసుకెళ్లారు. వీరి వెంట ప్రిన్సిపాల్ ఎంఏ ఖయ్యూ%శీ%, వైస్ ప్రిన్సిపాల్ ప్రేమలీల, పీఈటీ బుద్దుల తిరుపతి, ఎండీ తాజుద్దీన్, కుమార స్వామి, లక్ష్మి వెళ్లారు.

## దుద్దిల్ల.శ్రీధర్ బాబు చొరవతో మంథని బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తో కలిసి రామగిరి ఎంపీపీ నూతన సీ.సీ రోడ్ వర్క్ ప్రారంభం



మంథని( ప్రశ్నన్యూస్ ) రత్నపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 7 వార్డ్ కాకతీయ స్కూల్ బేగంపేట్ %శ% ఆవరణలో ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల.శ్రీధర్ బాబు చొరవతో సాంక్షన్ అయిన సి.సి.రోడ్ వర్క్ పూజ చేసి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామగిరి ఎంపీపీ అరెల్లి.దేవక్క-కొమురయ్య గౌడ్ ,మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల.తిరుపతి యాదవ్ కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల అధ్యక్షులు రొడ్డ.బాపన్న రామగిరి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బండారి.సదానందం , రత్నపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ.అంజన్న , తాజా మాజీ సర్పంచ్ దేవునూరి.రజిత-శ్రీనివాస్ బొల్లపల్లి. స్వామి గౌడ్ ,ఎరుకల. బాబురావ్ వనం.రాంచందర్ రావు ,తీగల.సమ్మయ్య ,కొడారి.సదన్న, మట్ట.రాజ్ కుమార్, మొత్కూరి.అవినాష్ గౌడ్, గిరవేణ. రాములు యాదవ్, తాటి.గోపాల్, గుండ. రాజు, కురిమిళ్ళ. సుదాకర్, దార్నం.చంద్రమౌళి, బండారి.శివ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**- సిద్ధిక్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరంలో**

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఫౌండేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని సిద్ధిక్ నగర్ లో రఘునాథ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ లో దాదాపు 500 మంది మహిళలు, పిల్లలు, వృద్ధులు, ఉచిత వైద్య శిబిరంలో చికిత్స చేయించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రఘునాథ్ ఫౌండేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ కనిపించని ఆ దేవుడు ఊపిరిపోస్తే, కనిపించే ఈ వైద్య దేవుళ్లు మనకు పునర్జన్మను ఇస్తారు అని అన్నారు. హెూలిస్టిక్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్. రామ చంద్ర, తోపాటు హాస్పిటల్ బృందం సహకారంతో రఘునాథ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన మెగా హెల్త్ క్యాంప్ విజయవంతంగా సిద్దిక్ నగర్ కాలనీ వాసులందరూ ఉపయోగించుకున్నందుకు రఘునాథ్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ పీరోజి,నందు, ఫాసిల్, గోపాల్ గౌడ్, లక్ష్మి భాయి,కొండల్ రెడ్డి, రాము యాదవ్, గణేష్ యాదవ్, మొహమ్మద్, చోటు భాయ్, వెంకటేష్, రఘునాథ్ ఫౌండేషన్ సభ్యులు అఖిల్, సుకుమార్, సాయి సందేశ్, కార్తిక్, సంగీత్, ముస్తక్, ఇమ్రాన్, శ్రీనివాస్, స్వర్ణ, అనిల్, నాగరాజ్, నరేశ్, సత్తి పండు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీశైల క్షేత్రం లో శాశ్వత అన్నప్రసాద వితరణకు కు రూ, లక్ష విరాళం

**దాతకు బాండు అందజేస్తున్న ఆలయ సహాయ కార్యనిరవాహణాధికారి**



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ కు హైదరాబాద్ వాస్తవ్యులు ఎం. రాజారామ్ 1,00,000/-విరాళాన్ని ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం . ఫణిధర ప్రసాద్ కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు.

# శ్రీశైలం దేవస్థానంలో మహాకుంభాభిషేకం

**మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సమీక్షించిన దేవదాయశాఖ కమీషనర్ ఎస్. సత్యనారాయణ**





శ్రీశైలం ( ప్రశ్న న్యూస్) కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు, దేవస్థానం వైదిక కమిటీ సభ్యులు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.అదేవిధంగా స్థానిక తహాశీల్దార్ సి. గుర్రప్ప, డిప్యూటీ తహాశీల్దార్ కిషోర్కుమార్, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమీషనర్ వారు మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన జరుగనున్న మహాకుంభాభిషేక మహెూత్సవంలో శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నింటిని పరిపూర్ణంగా జరిపించాలన్నారు. సమయపాలనతో ఆయా వైదిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలతో పకడ్బందీగా ఆయా ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యంగా ఆలయంలోని గర్భాలయాల విమానాలకు, ఆలయ గోపురాలకు, ఉపాలయాల గోపురాలకు, పంచమఠాలకు ఏర్పాటు చేసిన పరంజాలు దృఢంగా ఉండేవిధంగా సరిచూసుకోవాలన్నారు.అన్ని విభాగాల అధికారులు కూడా ఎప్పటికప్పుడు ఆయా ఏర్పాట్లను సరిచూసుకుంటూ ఎటువంటి లోపాలు లేకుండా కుంభాభిషేకమహెూత్సవాన్ని జరిపించాలన్నారు. కుంభాభిషేక సమయములో ఆలయ వేళలు మొదలైనవాటిని ఆలయ ప్రసార వ్యవస్థ ద్వారా భక్తులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తుండాలన్నారు. మహాకుంభాభిషేకం సందర్భంగా సంప్రదాయరీతిలో ఆలయ ప్రాంగణాన్ని అలంకరించాలన్నారు. ముఖ్యంగా మామిడితోరణాలు, అరటి బోదెలతో, పుష్పాలతో ఆయా అలంకరణలు ఉండాలన్నారు. మహాకుంభాభిషేకాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా క్షేత్రపరిధిలో ప్రధాన కూడళ్ళలో ఎల్.ఈ.డి. స్క్రీన్లను ఏర్పాటు చేయాలన్నారు.ఈ మహాకుంభాభిషేక మహెూత్సవాన్ని శ్రీశైలటీవి ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని చేయాలన్నారు. అదేవిధంగా ఇతర చానల్స్ కూడా మహాకుంభాభిషేకాన్ని ప్రసారం చేసేవిధంగా శ్రీశైల టీవి ద్వారా క్లీన్ ఫీడును అందజేయాలన్నారు.అనంతరం మార్చి 1వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా కమీషనర్ వారు మాట్లాడుతూ జిల్లా యంత్రాంగ సహాయ సహకారాలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు.ముఖ్యంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయా ఏర్పాట్లు ఉండాలన్నారు. ప్రతీ భక్తుడు కూడా సౌకర్యవంతంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకుని క్షేమంగా తిరిగివెళ్ళే విధంగా అధికారులందరు కూడా సమిష్టిగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ క్రమబద్దీకరణ, వాహనాల పార్కింగు, మంచినీటి సరఫరా, క్యూలైన్ల నిర్వహణ, శివదీక్షా భక్తులకు జ్యోతిర్ముడి సమర్పణ ఏర్పాట్లు, ఆరుబయలు ప్రదేశాలలో విద్యుద్దీకరణ, తాత్కాలిక శౌచాలయాలు, పాతాళగంగలో పుణ్యస్నానాలు ఏర్పాటు, కేశఖండన సమర్పణ ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు.క్యూలైన్లలో వేచివున్న భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారం, బిస్కెట్లు మొదలైనవాటిని అందిస్తుండాలన్నారు.ఏడాది ఏడాదికి క్షేత్రాన్ని సందర్శించే భక్తుల సంఖ్య పెరుగుతున్నదని, కావున ఈ సంవత్సరం కూడా గత సంవత్సరం కంటే కూడా అధిక సంఖ్యలో భక్తులు క్షేత్రానికి వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకే గత సంవత్సరం కంటే కూడా ప్రతీ విభాగంలో కూడా అదనపు ఏర్పాట్లు తప్పనిఉండాలన్నారు. ఉత్సవాలలో మార్గసూచికలను, సమాచార బోర్డులను అన్నిచోట్ల కూడా అవసరం మేరకు ఏర్పాట్లు చేయాలన్నారు.పాతాళగంగలో నీటిమట్టం తగ్గుతున్న కారణంగా ఎప్పటికప్పుడు పుణ్యస్నానాల ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలన్నారు.ప్రధానంగా స్నానఘట్టాల ఎగువ భాగంలో జల్లు స్నానానికి ఏర్పాట్లు చేయాలన్నారు.క్షేత్ర పరిధిలో పారిశుద్ధ్య ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండాలన్నారు. ముఖ్యంగా క్షేత్ర పరిధిలోని శౌచాలయాలు ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలన్నారు. శౌచాలయాలకు నిరంతరం నీటి సరఫరా ఉండాలన్నారు.దర్శనం క్యూలైన్లు, లడ్డు ప్రసాదాల విక్రయకేంద్రాల క్యూలైన్లు మొదలైనవి దృఢంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. క్యూలైన్ల నిడివిని గత సంవత్సరం కంటే కూడా వీలైనంత మేరకు పెంచాలన్నారు. ఈ సమావేశంలో శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు శివప్రసాద్, అమ్మవారి ప్రధానార్చకులు మార్కండేయశాస్త్రి, వేదపండితులు గంటిరాధాకృష్ణశర్మ, అధ్యాపక పూర్ణానందరం, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వి. రామకృష్ణ, సహాయ కార్యనిర్వహణాధికారులు ఐ.ఎన్.వి. మోహన్, ఎం. హరిదాసు, శ్రీశైలప్రభ సంపాదకులు డా. సి. అనిల్కుమార్, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, భద్రతా విభాగం పర్యవేక్షకులు కె. అయ్యన్న తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## చరణ్ ఇంటిరియర్స్ ఆఫీస్ ను ప్రారంభించిన బీజేపీ రాష్ట కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఈరోజు లింగంపల్లి డివిజన్ ,సుప్రీం స్పోర్ట్స్ న్యూ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చరణ్ ఇంటిరియర్స్ ,డిజైన్ స్టూడియో అండ్ సేల్స్ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ చరణ్ ఇంటిరియర్స్ ,డిజైన్ స్టూడియో అండ్ సేల్స్ వ్యాపారాభివృద్ధి అంచలంచలుగా ఎదిగి ఇలాంటి మరెన్నో శాఖలను ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో చరణ్ ఇంటీరియర్స్ గ్రూప్ సభ్యులు బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులపై దుర్భాషలాడిన మాజీ ఎం.బి.సి. చైర్మన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

**: ఓయూ- నాచారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్**

**- ఓయూ ఏసిపి కి వినతి పత్రం**




హైదరాబాద్(ప్రశ్న న్యూస్) జర్నలిస్టుల గురించి చులకన చేసి మాట్లాడిన మాజీ ఎం.బి.సి. చైర్మన్ తాడూరి శ్రీనివాస్ పై తన స్థాయిని మరిచి జర్నలిస్టుల గురించి చులకన చేసి మాట్లాడడాన్ని, ఓయూ- నాచారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్, తీవ్రంగా తప్పు పట్టారు.ఇది ఎంత మాత్రం మంచి పద్ధతి కాదని సూచించారు. పత్రికలు, ఛానళ్లు స్థాపించిన వాళ్లకు కులం ఉండవచ్చేమో కానీ కలాలకు కులం ఉండదని గుర్తు పెట్టుకోవాలని స్పష్టం చేశారు.

తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కీలకమైన పాత్ర పోషించారని, ఆ విషయం మరిచి పోతే ఎలా అని ప్రశ్నించారు. అధికారం పోయింది కదా అని అహంకార పూరితంగా మాట్లాడటం దారుణమన్నారు. బంది పోట్ల రాష్ట్ర సమితి చేస్తున్న ఆగడాలను, అవినీతి అక్రమాలను బయట పెడితే జర్నలిస్టులను హేళనహేళన చేయడం ఎలా అని నిలదీశారు. చేసిన కామెంట్స్ ను ఖండిస్తున్నాననము అని ఓయూ- నాచారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్, టీయూడబ్ల్యూజే - 143 స్పష్టం చేశారు. తక్షణమే మాజీ ఎం.బి.సి. చైర్మన్ తాడూరి శ్రీనివాస్ జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## కొడుమూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వై మద్దిలేటి

**- ఎనిమిదో జాబితాలో అవకాశం**

**- వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో జోరుగా చర్చలు**





కొడుమూరు (ప్రశ్న న్యూస్) కర్నూలు జిల్లాలో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. ఇదే సమయంలో ఏపీ ముఖ్యమంత్రి , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జిల్లాలోని కొడుమూరు నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వై.మద్దిలేటి పేరును ప్రకటించనున్నారు. త్వరలోనే ఎనిమిదో జాబితా వెల్లడి కానుంది. ఈ నేపథ్యంలోనే నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మద్దిలేటి మద్దతుదారులు, అభిమానులు, ప్రజలు మద్దిలేటికే టిక్కెట్ ఇచ్చే అవకాశం ఉందని జోరుగా చర్చించుకుంటున్నారు. అయితే త్వరలోనే ఈ మేరకు ప్రకటన రానున్న దృష్ట్యా నియోజకవర్గంలో వైసీపీ శ్రేణుల్లో జోష్ నింపుతోంది.

## బీజేపీ చీఫ్ జేపీ నడ్డా పదవీ కాలం పొడిగింపు



బీజేపీ చీఫ్ జేపీ నడ్డా పదవీ కాలాన్ని ఈ ఏడాది జూన్ వరకూ పొడిగించారు. ఈ ఏడాది జనవరిలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఈ నిర్ణయం ప్రకటించగా తాజాగా పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం ఆమోదించింది. జేపీ నడ్డా స్వయంగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని పార్టీ ఆయనకు కట్టబెట్టింది. ఈ నిర్ణయాలకు ఆ తర్వాత పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆమోద ముద్ర వేయాల్సి ఉంటుంది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాలు, ప్రచార పర్వం వంటి అంశాలపై వేలాది మంది పార్టీ సభ్యుల సమక్షంలో చర్చ చేపట్టారు. 2019లో పార్టీ చీఫ్ అమిత్ షా కేంద్ర మంత్రి పదవిలో ఉండగా జేపీ నడ్డా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు చేపట్టారు. 2020లో పార్టీ పూర్తికాల అధ్యక్ష బాధ్యతలను జేపీ నడ్డా చేపట్టారు. ఇక పార్టీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా పదవీ కాలాన్ని ఈ ఏడాది జూన్ వరకూ పొడింగించారు. జేపీ నడ్డా నాయకత్వంలో బీజేపీ పలు రాష్ట్రాల్లో ఘన విజయాలు సాధించిందని, కొన్ని రాష్ట్రాల్లో గణనీయ సంఖ్యలో తమ ఎమ్మెల్యేలు గెలుపొందారని నడ్డా పదవీకాలం పొడిగింపును ప్రకటిస్తూ అమిత్ షా ఇటీవల ప్రస్తావించారు. ఇక రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 370కి పైగా స్థానాలు, ఎన్డీయే 400పైగా స్దానాల్లో గెలుపొందుతుందని జేపీ నడ్డా ధీమా వ్యక్తం చేశారు.

# శుక్రగ్రహంపై గ్రహాంతరవాసుల జీవం..?

సూర్యమండలంలో కేంద్రమైన భానుడికి దగ్గరగా ఉన్న రెండవ గ్రహం శుక్రుడు. చంద్రుడి తరువాత శుక్రగ్రహం కూడా రాత్రివేళ ఆకాశంలో ప్రకాశవంతంగా వెలుగులు పంచగలుగుతుంది. సూర్యుడి చుట్టు ఒకసారి తిరగడానికి శుక్రగ్రహానికి 224.7 రోజులు పడుతుంది. ఆకారం, ద్రవ్యరాశి, సూర్యుడి నుండి దూరం మరియు సంఘటనలలో శుక్రగ్రహం మరియు భూగ్రహం ఒకేలా ఉన్నందున శుక్రుడిని భూమి 'సోదర గ్రహం (సిస్టర్ ప్లానెట్)' అంటారు. భూగ్రహం కోట్ల జీవులకు నెలవుగా ఉంది. శుక్రగ్రహంపై కూడా జీవుల ఉనికి ఉందనే ఆధారాలను 14 సెప్టెంబర్ 2020 రోజున అంతర్జాతీయ ఖగోళ శాస్త్రవేత్తల జట్టు వ్యక్తం చేసింది. శుక్రగ్రహం వాతావరణంలో ఆసక్తికలించే అరుదైన రసాయన అణువు "ఫాస్ఫీన్" ఉందని గుర్తించారు. సాధారణంగా జీవులు మాత్రమే ఉత్పత్తి చేయగల ఫాస్ఫీన్ ఉండడంతో శుక్రుడిపై 'గ్రహాంతరవాసులు లేదా ఏలియన్స్ లేదా ఎక్స్ట్రా టెరెస్టియల్ జీవులు' ఉండవచ్చనే దిశలో పరిశోధనలు సాగుతున్నాయి. ప్రత్యక్షంగా శుక్రుడిపై జీవి ఉనికి గుర్తించినప్పటికీ, దాని వాతావరణంలోని ఆమ్ల మేఘాల సమీపాన రసాయన ఫాస్ఫీన్ ఉండడం ఆశ్చర్యాన్ని మరియు ఆసక్తిని రేకెత్తిస్తున్నదని పరిశోధకులు అంటున్నారు. భూమిపైన ఫాస్ఫీన్‌ను బ్యాక్టీరియా లేదా అసాధారణ పరిస్థితుల మధ్య పరిశ్రమలు మాత్రమే ఉత్పత్తి చేయగలవు. జీవులు మాత్రమే ఉత్పత్తి చేయగల ఇలాంటి రసాయన అణువులను శుక్రగ్రహ వాతావరణం కలిగి ఉండటమే ప్రాణుల ' జీవ-సంతకం (బయో-సిగ్నేచర్)' వైపుకు మన దృష్టిని ఆకర్షిస్తున్నాయి. శుక్రగ్రహ జీవుల ఉనికి పట్ల లోతైన అన్వేషణ చేస్తున్న అమెరికాలోని యంఐటి మాలిక్యులార్ ఆస్ట్రోఫిజిస్ట్ 'క్లార సౌసా-సిల్వా' అభిప్రాయం ప్రకారం ఫాస్ఫీన్ ఉనికి మరే ఇతర పద్దతిలో తయారుకాదని, ప్రాణులకు మాత్రమే దీనిని ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉంటుందనే వాదన వినిపిస్తున్నారు. శుక్రగ్రహ ఉపరిత వాతావరణంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని, కాని గ్రహ ఉపరితలానికి 50 కిమీ ఎత్తున ఉన్న పొరలలో సాధారణ ఉష్ణోగ్రతాపీడనాలతో పాటు సల్ఫ్యూరిక్ ఆమ్లం, కార్బన్‌డైఆక్సైడ్ మరియు స్వల్ప నీటి ఆవిరి ఉండడంతో సహ సూర్యరశ్మి తీవ్రత తక్కువగా నమోదవుతుందని తెలుపుతున్నారు. ఈ వాతావరణ పరిస్థితులలో ప్రాణులు ఉండే సంభావ్యతలను కొట్టిపారేయలేమని నిర్ధారణకు వస్తున్నారు. ఇలాంటి పరిశోధనా ఫలితాలు అమెరికా 'నాసా' శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షించి మరింత లోతైన పరిశోధనలను చేసే అవకాశం ఉంటుందని అంటున్నారు. రాబోయే రోజుల్లో శుక్రగ్రహం పైకి వెళ్ళగలిగే రోవర్ మిషన్లు కార్యరూపం దాల్చి, అక్కడి సాంపుల్స్ తేగలిగితే ఈ విషయంలో మరింత స్పష్టత రానుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఫాస్ఫీన్ వాయువు విషపూరితమైనదని, రసాయన ఆయుధాల తయారీలో వాడుతారని మనకు తెలుసు. అసాధారణ పరిస్థితులలో మాత్రమే పరిశ్రమలలో తయారు చేయగల దుర్వాసనగల ఫాస్ఫీన్ అణువులో ఫాస్ఫరస్ పరమాణువుతో మూడు హైడ్రోజన్ పరమాణువుల కలిసి బంధాలు ఏర్పరచుకొని పిరమిడ్ ఆకృతితో ఫాస్ఫీన్ (%ూఎ%3) ఏర్పడుతుంది. శుక్రుడిపై గ్రహాంతరవాసులు ఉన్నారనే రుజువులు ఖచ్చితంగా లేకపోయినా ఫాస్ఫీన్ వాయు ఉనికి ద్వారా జీవం ఉందనే వాదన బలపడుతోంది. ఈ ఆసక్తికర అంశాన్ని లోతైన పరిశోధనలతో సత్వరమే శుక్రగ్రహంపై జీవ-సంతకం నిర్ధారించబడాలని అందరం ఆశిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
జాతీయ ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత
విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ డిగ్రీ పిజీ కళాశాల

# సీఎం రేవంత్‌పై కవిత మాటలదాడి

## - తలా, తోక లేకుండా చేశారని విమర్శలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎన్నికల వేడి ముగిసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య కవ్వింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేసీఆర్ కుటుంబ సభ్యుల మధ్య మాటల దాడి ఆగేలా కనిపించడం లేదు. శాసనసభలోనే కాదు బయట కూడా విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకుంటున్నారు. కులగణనపై శాసన సభలో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత విరుచుకుపడ్డారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఒకే కుటుంబం దగ్గర ఉన్నాయంటూరీ రేవంత్ వ్యాఖ్యలు ఆయన సంకుచిత మనస్థత్వానికి నిదర్శనమన్నారు. ఆయన కేసీఆర్ కుటుంబాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. పదేపదే కేసీఆర్ పేరు తలచుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి ఉండలేకపోతున్నారని ఆమె ఎద్దేవా చేశారు.

## - కవిత మాటల దాడి

కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మరోసారి విరుచుకుపడ్డారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలన్నీ కేసీఆర్ కుటుంబం దగ్గరే ఉన్నాయని శాసనసభలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆమె మండిపడ్డారు. ఇకనైనా సంకుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని ఆమె సూచించారు. 2011లో యూపీఏ ప్రభుత్వం రూ.4,500 కోట్ల ఖర్చుతో దేశవ్యాప్తంగా కులగణన చేసినా, నివేదిక మాత్రం ఇంకా బయటపెట్టలేదని గుర్తుచేశారు. ఆ వివరాలు రాహుల్ గాంధీ కుటుంబం దాచిపెట్టుకుందా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తక్షణం ఆ నివేదికను బయట పెట్టించాలన్నారు. కాంగ్రెస్ హయాంలో ఆల్రెడీ కులగణన చేపట్టిన తర్వాత కూడా రాహుల్ గాంధీ పదేపదే మళ్లీ కులగణన చేపడతామని చెప్పుకోవడం బీసీలను మోసం చేయడమేనన్నారు. ఇంతకు ముందు చేపట్టిన కులగణన నివేదక బయటపెడితే సరిపోతుంది కదా అని కవిత విమర్శాలు. ఎన్నికలు వచ్చేసరికి కాంగ్రెస్ పార్టీకి బీసీలు గుర్తుకు వస్తారని ఆమె మండిపడింది. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు బీసీల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి బీసీ వ్యతిరేక పార్టీ అని అందరికీ తెలుసునన్నారు. గతంలో పార్లమెంట్‌లోనే రాజీవ్‌గాంధీ బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడారని ఆరోపించారు. అందుకే ఆ పార్టీకి బీసీలు ఎప్పుడూ దూరంగానే ఉంటారని కవిత గుర్తుచేశారు. తలా తోకా లేకుండా ప్రవేశపెట్టిన తీర్మానంతో కులగణన ఎలా చేస్తారని నిలదీశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానం అసంపూర్తిగా ఉందని కల్వకుంట్ల కవిత ఆరోపించారు.

## -చట్టబద్ధత కల్పించండి

కులగణనకు చట్టబద్ధత కల్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. తెలిపారు. తక్షణమే అసెంబ్లీలో చట్టాన్ని ఆమోదించాలన్నారు. బీసీ సబ్ ప్లాన్‌కు కూడా చట్టబద్ధత కల్పించాలన్నారు. కులగణన తీర్మానం కంటితుడుపు చర్య అని పేర్కొన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదన్నారు. కులగణన ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఎలా చేస్తారో చెప్పకుండా ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందన్నారు. స్పష్టత లేని కులగణన తీర్మానం బీసీలను మభ్యపెట్టేందుకే తెచ్చారన్నారు. బిహార్, కర్ణాటకలో కులగణన చేపట్టే ముందు చట్టం చేశారని కవిత గుర్తుచేశారు. అదే విధంగా తెలంగాణలోనూ చట్టం చేసిన తర్వాతే కులగణన చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

# ధర్మ సూత్రధారీ హే మురారీ



'కృష్ణస్తు భగవాన్ స్వయమ్'... కృష్ణుడే పరమతత్త్వం... చరమ లక్ష్యం... ఆయన గురించి చదవడం, చెప్పడం, పాడడం, వినడం... అన్నీ అపురూపమైన అనుభవాలే. 'నీలో లేని చోద్యాలు ఈ ప్రపంచంలో ఏం ఉంటాయి?' అని అక్రూరుడన్నా... 'అటువైపు కృష్ణుడున్నాడు... ఇటువైపు ఎవరున్నారు' అని సంజయుడు హెచ్చరించినా... అవన్నీ పరమాత్మ విరాట్‌రూపాన్ని విశదీకరించే ఉదాహరణలే... క్రియ, బోధ కలగలిసిన అద్భుత తత్త్వం ఆయనది... యుగావసరాలకు అన్వయించుకోదగ్గ మహాగాథ శ్రీకృష్ణుడిది. భక్తుల కోర్కెలు తీర్చే క్రమంలో భగవంతుడు రెండు రకాల విధానాలను అనుసరిస్తాడు. సర్వం తానే స్వయంగా నిర్వహించి, తనపై మనకున్న నమ్మకాన్ని పెంచుకోవడం మొదటి పద్ధతి. మన ప్రయత్నంలో రహస్యంగా సహకరించి, మనపై మనకు నమ్మకాన్ని పెంచి విజేతలుగా తీర్చిదిద్దడం రెండో పద్ధతి. ఇందులో మొదటి దాన్ని దైవికం అని, రెండోదాన్ని పౌరుషం అని శాస్త్రం నిర్వచించింది. పరమాత్మ ప్రతి అవతారంలో ఏదో ఒకమార్గాన్నే ఎంచుకున్నాడు. కానీ కృష్ణావతారంలో మాత్రం రెండు విధాలుగానూ మనకు ఆయన దర్శనమిస్తాడు. దుష్టశిక్షణ, శిష్ట రక్షణల్లో భాగవతంలోని కృష్ణుడు ఎవరి సహాయాన్నీ కోరలేదు. స్వయంగా తానే అవతార లక్ష్యం దిశగా సాగిపోయాడు. భారతంలోని కృష్ణుడు మాత్రం రెండో పద్ధతి అనుసరించాడు. చేసిందంతా తానే అయినా ఘనతను మాత్రం పూర్తిగా పాండవుల పరం చేశాడు. వారిని విజేతలుగా నిలబెట్టాడు. భాగవత కృష్ణుడు విశేష రసజ్ఞ మనోజ్ఞ మూర్తి. భారత కృష్ణుడు అసాధారణ అలౌకిక ప్రజ్ఞానిధి. కృష్ణ కథలో ఈ రెండూ విభిన్న కోణాలు. ఈ రెండు రకాల పాత్రల స్వభావాలు విభిన్నమైనవి, అదే సయమంలో సర్వసమగ్రమైనవి.

**అదే కృష్ణమాయ!** భాగవత కృష్ణుడి బాల్యచేష్టలు ముగ్ధమోహనాలు. అదే సమయంలో లోకకల్యాణాలు. పసిబాలుడు భయంకర రాక్షస మూకలను మట్టుబెట్టినప్పుడు జనం నివ్వెరపోవడం సహజం. అవతార పురుషుడిగా అనుమానించడం సాధారణం. అలాంటి వారిని చిలిపి చేష్టల ముసుగులో ముంచేసేవాడు. ఇది లోకం దృష్టికి సమ్మోహనకరంగా, అదే సమయంలో లోచూపునకు సంక్లిష్టభరితంగా కనిపించేది. గోపబాలురకు చెలికాడిగా, గోపికలకు వెన్నెల వేలుపుగా ఆటపాటలతో అలరించిన అపూర్వ ఘట్టాలను అనుశీలించేటప్పుడు మనం కూడా వారిలా మారిపోవడాన్నే కృష్ణమాయ అంటారు. రమణీయ రసానుభూతులు పంచడంతో పాటు రాక్షస సంహారం కూడా ఆయన చేశాడు. ఒక పురాణ పురుషుడి సర్వసమగ్ర వ్యక్తిత్వానికి ఇది గొప్ప ఉదాహరణ.

**సుస్థిర పాలన కోసం...** భారత కృష్ణుడు ధీరోదాత్తుడు, రాజనీతిజ్ఞుడు, వ్యూహనిర్మాణ చతురుడు, స్ఫూర్తిప్రదాత, మహానేత. ఆయన అవతరించే సమయానికి లోకంలో పరిస్థితులు విషమంగా ఉన్నాయి. కంస, జరాసంధ, కాలయవన, నరక, శిశుపాల, దుర్యోధనాది స్వార్థ పరుల చేతుల్లో అధికారం, సంపద ఖైదీలయ్యాయి. ఇవన్నీ దుష్టుల చేతుల్లో ఉన్నప్పుడు సామాజిక పరిస్థితులు కూడా దయనీయంగా ఉంటాయి. ధర్మంలేని చోట భద్రత, నీతిలేని చోట మనశ్శాంతి ఉండవు. అలాంటి రాజుల చేతుల్లోనుంచి ప్రజలను రక్షించాలి. సువ్యవస్థను స్థాపించాలి. రాజ్యం చిన్నచిన్న ముక్కలుగా చీలిపోయి ఉంది. అరాచకం, అనైక్యత పెరిగిపోయాయి. ఆ దుస్థితిని, క్లిష్టతను పారదోలేందుకు కేంద్ర రాజ్య వ్యవస్థను ఊహించిన, నిర్దేశించిన అద్భుత రాజనీతిజ్ఞుడు శ్రీ కృష్ణుడు. ధర్మం తప్పిన రాజులందరినీ స్వయంగానో, పాండవుల చేతనో తుదముట్టించాడు. తాను రాజ్యాధికారం కోరుకోకుండా ధార్మిక చింతనాశీలురను పాలకులుగా ఎంచి, రూపొందించి సుపరిపాలనా కేంద్ర వ్యవస్థను నిర్మించాడు. ధర్మజుని నాయకునిగా తీర్చిదిద్దిన నాయక నిర్ణేత శ్రీకృష్ణుడు.

**యుద్ధం కూడా యజ్ఞమే!** భగవద్గీత ఆవిర్భావం కూడా ఈ యుగావసరమే. అడవిలో ముక్కు మూసుకుని కూర్చున్న సర్వసంగపరిత్యాగి తన శిష్యులకు ఏకాంతంగా నూరిపోసిన ధర్మోపదేశం కాదిది.. పద్దెనిమిది అక్షౌహిణుల మహాసైన్యం యుద్ధరంగంలో మోహరించి, కయ్యానికి కాలుదువ్వుతున్న ఉత్కంఠ స్థితి. తాత్కాలిక నిర్వేదానికి గురై ధర్మసంకటంలో పడిన మహాయోధుణ్ణి కార్యోన్ముఖుణ్ణి చేసేందుకు ప్రవచించిన ఉపదేశం. ఈ లోకానికంతటికీ వర్తించే ధీరవచనం. గీతాచార్యుడిగా శ్రీకృష్ణుడి వ్యక్తిత్వం శిఖరసమానమైంది. ఆయుధాన్ని పట్టనని ప్రకటించిన శ్రీకృష్ణుడు, భీమార్జునులను ఆయుధాలుగా మలుచుకుని కురుక్షేత్ర మహాసంగ్రామాన్ని సాగించాడు. యుద్ధాన్ని క్రతువు అన్నాడు పరమాత్మ. క్రతువు అంటే యజ్ఞం. 'న మమ' అనుకోవడం యజ్ఞంలో ప్రధానాంశం. 'నాది కాదు' అని ఆ మాటకు అర్థం. ఏం చేసినా, ఏం పొందినా 'న మమ' అనే భావనతో ఉండడం యోగి లక్షణం. అహంకార, మమకారాలను ఆహుతి చేసే మహోన్నత పరిణిత త్యాగశీలతనే కృష్ణుడు కర్మయోగం పేరిట అర్జునుడికి బోధించాడు. అది ఎప్పటికీ, సర్వమానవాళికీ అనుసరణీయం. కృష్ణా! ఓ మాట అడుగుతాను. నిజం చెబుతావా...? మనం ఆపదలో ఉన్నప్పుడు అడగకపోయినా వచ్చి మనకు సాయం చేసేవాడే స్నేహితుడని నువ్వే చెప్పావు కదా. మరి పాండవులు అన్ని కష్టాల్లో కూరుకుపోయినప్పుడు నువ్వేం చేస్తున్నావు? నువ్వు చెబితే ధర్మరాజు జూదం ఆడేవాడు కాదు కదా? లేదా నువ్వే ధర్మరాజు పక్షాన ఆడి అతడిని గెలిపించవచ్చుకదా. మరి నువ్వెందుకు అలా చూస్తుండిపోయావు? అంటూ నేరుగా కృష్ణుడినే అడిగాడు ఉద్ధవుడు. మరొకరైతే కృష్ణుడిని ఈ ప్రశ్న అడగటానికి కూడా ధైర్యం చేసేవారు కాదు. కానీ, ఇక్కడ అడిగినవాడు ఉద్ధవుడు. కృష్ణుడికి పరమ ప్రాణమిత్రుడు. రూపంలో కూడా అచ్చం కృష్ణుడిలాగా ఉండేవాడు. ఎంతటి ప్రాణమిత్రుడంటే నిద్రలో కూడా కృష్ణుడి పేరునే కలవరించేవాడు. అంతటి మిత్రుడు అడిగేసరికి శ్రీకృష్ణుడు కూడా మొహమాటం లేకుండా సమాధానం చెప్పాడు. ఉద్ధవా! విజయం ఎప్పుడూ వివేకవంతుడినే వరిస్తుంది. దుర్యోధనుడు వివేకవంతుడు. అందుకు ఆటలో నైపుణ్యం ఉన్న శకునితో తన ఆట ఆడించాడు. ధర్మరాజు మాత్రం తానే ఆట ఆడాలని అనుకున్నాడు. పైగా నేను అటువైపు రాకూడదని కోరుకున్నాడు. అందుకే అతడు పిలిచేవరకు రాకూడదని నిశ్చయించుకున్నా. పిలిస్తే మాత్రం తప్పకుండా వెళ్లేవాడిని అన్నాడు. అంటే కృష్ణా! తీవ్రమైన ఆపదల్లో కూరుకుపోయి పిలిస్తే గానీ రావా అంటూ మరోప్రశ్న వేశాడు ఉద్ధవుడు. మిత్రమా! జీవితంలో ప్రతిదీ కర్మానుసారమే జరుగుతుంది. నేను పక్కన ఉండి చూస్తుంటాను కానీ కర్మను మార్చలేను అన్నాడు కృష్ణుడు. అదేంటి కృష్ణా! నీ భక్తుల పక్కనే ఉంటూ వారు ఆపదలో ఉంటే చూస్తూ ఊరుకుంటావా? అన్యాయం కదూ అన్నాడు ఉద్ధవుడు. కృష్ణుడు నవ్వుతూ... మిత్రమా! నేను పక్కన ఉన్నాననే భావన ఉంటే అసలు తప్పే చెయ్యరు కదా భక్తులు అన్నాడు. తత్త్వం బోధపడింది ఉద్ధవుడికి. ఇంకా ఎన్నో సందేహాలు అడిగాడు. అన్నిటికీ తృప్తిగా సమాధానాలు చెప్పాడు పరమాత్మ. అవతార పరిసమాప్తి కాలంలో ఉద్ధవుడి పేరు మీద లోకం తన మీద వేసే నిందలు, వేసే ప్రశ్నలన్నింటికీ పరమాత్మ సమాధానం చెప్పాడు. ఈ సమాధానాల సమాహారమే 'ఉద్ధవగీత'గా ప్రసిద్ధిపొందింది.

**ఆ అయిదు భావాలు...** శ్రీకృష్ణుడు లీలామానుష రూపుడు. మానవుడిగా, దైవంగా మార్చిమార్చి తన వైభవాన్ని ప్రదర్శించాడు. శాంత, దాస్య, వాత్సల్య, సఖ్య, మధుర భావాలను భక్తులు భగవంతుడిని చేరుకునే సులభ మార్గాలుగా భావించాలి. వాటిని స్వయంగా శ్రీకృష్ణుడి జీవితంలో కూడా మనం చూడొచ్చు.

**శాంతం:** ఎంత ఉద్రిక్త పరిస్థితుల్లోనైనా నందనందనుడు శాంతంగా వ్యవహరించాడు. శిశుపాలుడు నిండు సభలో అవమానపరిచి అనరాని మాటలు అంటున్నా ప్రతిఘటించలేదు. ఉద్రేకపడలేదు. భీష్మాదులు శిశుపాలుడిని హెచ్చరిస్తున్నా తాను మాత్రం పౌరుషానికి పోలేదు. ఇచ్చిన మాట ప్రకారం నూరు తప్పులను శాంతంగానే కాచాడు.

**దాస్యం:** పెద్దల వద్ద వినయ విధేయతలతో ఉండడమే దాస్యభావం. దేవాదిదేవుడైనా అగ్రజుల వద్ద అణకువగానే మెలిగాడు. గురువు సాందీపుని వద్ద బంటులా పనిచేశాడు. రేపల్లెలో గోవుల కాపరిగా ఆ మూగజీవాలనూ సేవించాడు. అందుకే దాస్యంలో ఆయనను మించిన దివ్యాంశుడు లేరంటారు.


వాత్సల్యం: చిన్న వాళ్లతో ప్రేమగా, ఆదరంగా ఉండడం వాత్సల్యం. ధీరగంభీరుడైన దేవకీపుత్రుడు వాత్యల్యానికి కూడా మారుపేరు. తనను ఆశ్రయించిన వారిని ఆదుకోవడంలో ఆయనను మించిన కరుణామూర్తి మరొకరు కానరారు. ద్రౌపది 'అన్నా! నీవే దిక్కు' అన్నందుకు నిండు సభలో ఆమె గౌరవాన్ని కాపాడాడు. సుయోధనుడు రాజభోగాలను సిద్ధంచేసినా, విదురుని ప్రేమపూర్వక ఆహ్వానాన్నే మన్నించాడు.

**సఖ్యం:** సన్నిహితులతో, స్నేహితులతో ప్రేమగా ఉండడం సఖ్యం. సఖ్యభావంతో సన్నిహితుల హృదయాల్లో నిలిచిపోయాడు ఈ హృ షీకేశుడు. చిన్ననాటి స్నేహితుడు కుచేలుడు నిరుపేదైనా, సతీ స మేతంగా అతని పాదాలు కడిగి ఆ జలాన్ని తన తలపై చలు ్లకు న్నాడు. ఆయన తెచ్చిన అటుకులనే మధురపదార్థాలుగా స్వీక రిం చాడు. ఇకఅర్జునుడికిఇష్టసఖుడిగాతుదివరకువెన్నంటి కాపాడాడు.

**మధురభావం:** తనను ఆరాధించే వాళ్లతో అంతే ఆరాధనతో ఏకమైపోవడం మధురభావం. గోపికలను మధురభావంతో ముంచెత్తి వాళ్లను అనేక లీలల్లో ఓలలాడించాడు. వారికి అలౌకికమైన ఆనందాన్ని అందిస్తూనే అంతిమంగా వారికి మోక్షాన్ని ప్రసాదించాడు. మధురభావం పరమాత్మ ఏ ఇతర అవతారంలోనూ కనిపించదు.

# చందన రూపుడు.. సింహాచలేశుడు





దేశంలోని అన్ని నారసింహ క్షేత్రాల్లో విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం క్షేత్రం అతి ప్రాచీనమైనది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ విశాఖపట్నం నగరానికి 11 కి.మీల దూరంలో తూర్పు కనుమల్లోని సింహగిరిపై సముద్రమట్టానికి 800 అడుగుల(244మీ)ఎత్తున ప్రశాంత వాతావరణంలో శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం ఉంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశారు. సింహాచలం ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రంగా ఉంది. విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రాంత భక్తులంతా సింహాద్రి అప్పన్నగా పిలుచుకునే వరాహ లక్ష్మీనరసింహస్వామి ఇక్కడ కొలువై ఉన్నాడు. నిత్యం చందనంతో కప్పబడి కనిపించే ఈ స్వామి నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ తదియ (మే నెలలో) వస్తుంది.

**ఆలయ చరిత్ర-స్థల పురాణం :** స్వయంభూవైన సింహాచల శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి వారికి ఇక్కడ 11వ శతాబ్దంలో ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం బట్టి తెలుస్తోంది. కళింగ శైలిలో నిర్మించిన ఈ ఆలయం అద్భుతమైన శిల్ప కళ, అందమైన గోపురాలతో భక్తులకు కనువిందు చేస్తుంది. ఆలయంలో పలు చారిత్రక సందర్భాల్లో వేసిన శిలా శాసనాలు చారిత్రక పరిశోధకులను ఆకర్షిస్తాయి. సత్యకాలంలో వేదాలు అపహరించిన హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహ అవతారం, ఆ తర్వాత యుగంలో హరి ద్వేషంతో.. భక్తులను హింసించిన హిరణ్యకశిపుని వధించిన నృసింహావతారాల కలయికగా.. స్వామి ఇక్కడ వరాహ నృసింహ స్వామిగా స్వయం వ్యక్తమయ్యారు. పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఇక్కడ రోజూ నాలుగువేదాలు, నాలాయిర దివ్య ప్రబంధాలు, పురాణాలు స్వామి వారి సన్నిధిలో పారాయణ చేస్తారు. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వైష్ణవ పుణ్యక్షేత్రాల్లో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (రూ.52 కోట్లు)కలిగిన దేవాలయమిదే. ఏడాది మొత్తంలో 12 గంటలు మాత్రమే దేవుడి నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి వారు ఏడాదిలో 364 రోజులు సుగంధ భరిత చందనంతో కప్పబడి ఉంటారు. భక్తులకు నిత్యం దర్శనం ఇచ్చేది.. ఈ చందన అవతారంలో వుండే స్వామి వారే. ఏటా ఒక్క వైశాఖ శుద్ధ తదియ నాడు మాత్రమే.. అర్ధరాత్రి నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం వరకూ ఆ నిజరూప దర్శనం ఉంటుంది. స్వామి వారి నుంచి తొలగించిన గంధాన్ని చందన ప్రసాదంగా భక్తులకు అందజేస్తారు. అలాగే గిరి ప్రదక్షిణ కూడా ఇక్కడ ప్రత్యేకంగా జరిగే ఉత్సవం. మిగతా సమయాల్లోనూ ఎంతో రద్దీగా ఉండే సింహాచలం ఆలయం ఈ రెండు సందర్భాల్లో ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బంగా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షల మంది భక్తులతో మరింత రద్దీగా మారుతుంది. ఈ సందర్భంగా ప్రత్యేక ఆర్జిత సేవలు ఉంటాయి. ఆలయంలో కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకొని కోరికలు కోరుకుంటే అవి తీరుతాయనేది భక్తుల విశ్వాసం.

**ప్రధాన పూజలు :** 1. స్వామి వారి నిత్యకల్యాణం: టిక్కెట్టు ధర రూ.1000, రోజూ జరిగే ఈ సేవలో స్వామివారి పట్టు శేష వస్త్రం, చీర, రవికె, 80 గ్రాముల బరువు ఉండే 6 లడ్డూలు, 2 పులిహోర ప్యాకెట్లు, ఆరుగురికి ఉచిత దర్శనం, అన్నదానంలో ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తారు.

2. స్వర్ణ పుష్పార్చన: టిక్కెట్టు ధర రూ.1116, ప్రతి గురువారం ఉదయం 7 గంటల నుంచి గంటపాటు జరుగుతుంది. పాల్గొన్న వారికి కండువా, రవికె, 2 లడ్డూలు, 2 పులిహోర ప్యాకెట్లు ఉచితంగా అందజేస్తారు.

**ఇతర సేవల ధరలు** సహస్రనామార్చన: రూ.200, అష్టోత్తర శతనామార్చన: రూ.100, లక్ష్మీ అష్టోత్తర శతనామార్చన: రూ.50, గరుడ సేవ: రూ.300, కప్పస్తంభ ఆలింగనం: రూ.25, లక్ష్మీనారాయణ వ్రతం: రూ.50, గోపూజ: రూ.50 గోసంరక్షణ పథకం విరాళం: రూ.1116, పశువుకట్టు: రూ.15, అన్నప్రాశన, అక్షరాభ్యాసం: రూ.50. ద్విచక్రవాహన పూజ: రూ.100, కారు పూజ: రూ.200
కేశఖండన: రూ.10

**టిక్కెట్లు దొరికే స్థలాలు:** అన్ని పూజా టిక్కెట్లు ఆలయంలోని కప్పస్తంభం వద్ద ఇస్తారు. రూ.100 దర్శనం టిక్కెట్లను గాలిగోపురం వద్ద ప్రత్యేక కౌంటర్లో ఇస్తారు. రూ.20 టిక్కెట్లు క్యూలైన్ల మధ్యలోనే ఇస్తారు.

**ప్రసాదాల ధరలు :** లడ్డూ(80గ్రాములు): రూ.5, పులిహోర : రూ.5, చక్కెర పొంగలి: రూ.3, రవ్వ లడ్డూ : రూ.2, దర్శన వేళలు , ఉదయం 6.30 నుంచి 11.30 వరకు సర్వదర్శనం, ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12 వరకు రాజభోగం సందర్భంగా అరగంట పాటు దర్శనాలు నిలుపుదల చేస్తారు. మధ్యాహ్నం 12 నుంచి 2.30 వరకు సర్వదర్శనం. మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు పవళింపు సేవ. దర్శనాలు ఉండవు . సాయంత్రం 3 నుంచి రాత్రి 7 వరకు సర్వదర్శనం. రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన. దర్శనాలు లభించవు.

రాత్రి 8.30 నుంచి 9 వరకు సర్వదర్శనం. రాత్రి 9.00 పవళింపు సేవ జరిగి తలుపులు మూసివేస్తారు. మరలా ఉదయం 6.30కి యథావిధిగా దర్శనాలు లభిస్తాయి. దర్శనం టిక్కెట్ల ధరలు,రూ.100 గాలిగోపురం నుంచి అంతరాలయంలోకి ప్రవేశం. రూ.100 అష్టోత్తరం టిక్కెట్టు. అంతరాలయంలో గోత్రనామాలతో పూజ చేస్తారు. రూ.20 సాధారణ క్యూలైన్ల నుంచి ఆలయంలోకి ప్రవేశం.

**రవాణా సౌకర్యం :** సింహాచల క్షేత్రం విశాఖపట్నం ద్వారా నౌకా, రైలు, రోడ్డు, విమాన మార్గాల్లో అనుసంధానమై ఉంది. విశాఖపట్నం విమానాశ్రయం నుంచి కేవలం 11 కి.మీ, విశాఖ ప్రధాన రైల్వే స్టేషన్ నుంచి 11 కి.మీ, విశాఖపట్నం బస్ స్టేషన్ నుంచి 12 కి.మీ దూరంలో ఉంది. సింహాచలానికి 5 కి.మీల దూరంలో గోపాలపట్నం వద్ద సింహాచలం రైల్వే స్టేషన్ కూడా ఉంది. ఆయా ప్రాంతాల నుంచి సింహాచలానికి విస్తృత రవాణా సదుపాయం ఉంది. అన్ని చోట్ల నుంచి నిత్యం పదుల సంఖ్యలో ప్రైవేట్ క్యాబ్‌లు, ఆటోలతో పాటు ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా వుంది. సింహాచలం కొండ దిగువ నుంచి ఎగువకు మాత్రం సింహాచలం దేవస్థానమే ప్రత్యేక వాహనాలను నడుపుతోంది. సొంత వాహనాలు ఉంటే నామమాత్రపు (రూ.10) టోల్ రుసుము చెల్లించి ఆ వాహనాల్లోనే చేరుకోవచ్చు. కొండ పైకి చేరుకునేందుకు దేవస్థానం వారు నాలుగు, ఆర్టీసీ వారు 20 బస్సులు నడుపుతున్నారు. ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుంది. ఇక చందనోత్సవం, గిరి ప్రదక్షిణ, ముక్కోటి ఏకాదశి, బ్రహ్మోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో ఆర్టీసీ మరిన్ని ప్రత్యేక సర్వీసులు నడుపుతుంది. వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేకంగా స్వామివారి ఆలయ గాలిగోపురం పక్కన లిఫ్టు సౌకర్యం ఏర్పాటు చేశారు.

**వసతి వివరాలు :** కొండపై సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే పలు సత్రాలు ఉన్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చందన టూరిస్టు రెస్ట్ హౌస్, తితిదే సత్రాలు ఉన్నాయి. కొండ కింద పలు ప్రైవేటు వసతి గదులు అందుబాటులో వున్నాయి.

**ఇతర దర్శనీయ స్థలాలు :** ఆండాళ్ సన్నిధి(గోదాదేవి), సింహవల్లీ తాయారు సన్నిధి, లక్ష్మి నారాయణ సన్నిధి, త్రిపురాంతక స్వామి ఆలయం, కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, శ్రీసీతారామస్వామి ఆలయం, గంగాధర, అడివివరం గ్రామం నుంచి 3 కి.మీల దూరంలో భైరవస్వామి సన్నిధి, కొండ దిగువ న వరాహ పుష్కరిణి, కొండ మెట్ల మార్గంలో ఆంజనేయ స్వామి ఆలయం, కొండపై శ్రీకృష్ణదేవరాయలు వేయించిన విజయ స్థూపం, సింహాచలానికి 8 కి.మీ దూరంలో శ్రీమాధవ స్వామి, వేణుగోపాల స్వామి, మల్లికార్జున స్వామి ఆలయాలు ఇక్కడికొచ్చే పర్యాటకులు, భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి.

**పరిసరాల్లోని దర్శనీయ స్థలాలు :** ఇక ప్రముఖ పర్యాటక ప్రాంతంగా పేరున్న విశాఖపట్నం, భీమిలి బీచ్, తొట్లకొండ బౌద్ధారామం, తదితరాలు ఉన్నాయి. ఇవి కాక, ఆంధ్రా వూటీగా పేరున్న ప్రముఖ పర్యాటక ప్రాంతాలు, బొర్రా గుహలు, అరకులోయ (సుమారు 100 కి.మీ) వెళ్లడమూ సౌలభ్యంగా ఉండటం సింహాచలం వచ్చే పర్యాటకులకు కలిసొచ్చే అంశాలుగా చెప్పుకోవచ్చు.

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల దుశ్చర్య.. పోలీసు ఆఫీసర్ హత్య



రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడ్డారు. దర్బాలో ప్రతి ఆదివారం జరిగే మార్కెట్‌లో పోలీసు ఆఫీసర్లు విధులు నిర్వర్తిస్తుంటారు. ఈ క్రమంలో పోలీసు ఆఫీసర్ తేజో రామ్ భార్య మార్కెట్‌లో విధులు నిర్వర్తిస్తుండగా, మావోయిస్టులు దాడి చేశాడు. గొడ్డలితో తేజో రామ్‌ను నరికి చంపారు. ఈ ఘటనపై బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ స్పందించారు. పోలీసు ఆఫీసర్ తేజో రామ్‌ను మావోయిస్టులు హత్య చేసినట్లు ఎస్పీ ధృవీకరించారు. తేజో రామ్ ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్‌కు చెందిన ఫోర్త్ బెటాలియన్‌లో కంపెనీ కమాండర్‌గా పని చేస్తున్నారు. ఈ బెటాలియన్‌ను దర్బా క్యాంపులో విధుల్లో ఉంచారు. అయితే మావోయిస్టులు గ్రామస్తుల మాదిరిగానే మార్కెట్‌లోకి ప్రవేశించి, ఈ దారుణానికి పాల్పడినట్లు తేలింది.

# అయోధ్య బాలరాముడిని దర్శించుకున్న మాజీ మంత్రి తలసాని



హైదరాబాద్ : అయోధ్య రామమందిరాన్ని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా అయోధ్య ఎమ్మెల్యే రాంచందర్ బిదాయితో కలిసి బాలరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు తలసాని శ్రీనివాస్ యాదవ్. పూజల అనంతరం ట్రస్ట్ సభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానించారు. హనుమాన్ గుడిని సందర్శించి, పూజలు చేశారు. అక్కడే ఉన్న గురూజీ రాజుదాస్ వద్ద తలసాని ఆశీర్వాదం తీసుకున్నారు.

# ఐసిస్ ఉగ్రవాదులకు అడ్డాలుగా మారిన ఆఫ్రికన్ దేశాలు



'ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా ' ఉగ్రవాద సంస్థ ఆఫ్రికా దేశాల్లో తన ప్రాబల్యాన్ని మరింత పెంచుకుంటోంది. ఏటికేడు కొత్త స్థావరాలను ఏర్పాటు చేసుకుంటోంది. ఏండ్లుగా ఆకలితో అలమటిస్తూ అల్లకల్లోలంగా మారిన పశ్చిమ ఆఫ్రికా దేశాలు ఇప్పుడు ఐసిస్‌కి అనువైన గమ్యస్థానాలయ్యాయి. ఐసిస్ కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయి. ప్రస్తుతం పశ్చిమాఫ్రికా దేశాలు పేదరికం, ఆకలితోపాటు అంతర్యుద్ధంతో తల్లడిల్లుతున్నాయి. నైగర్, మాలి, బుర్కినాఫాసో లాంటి పశ్చిమాఫ్రికా దేశాలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితులను ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు తమకు అనుకూలంగా మార్చుకుని స్థావరాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. పశ్చిమాఫ్రికా దేశాల్లో నెలకొన్న రాజకీయ అస్థిరతతోపాటు, అక్కడ ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద స్థావరాలు పెరుగుతుండటం ముప్పుగా పరిణమించిందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. ఐసిస్ ఉగ్రవాదులు పశ్చిమాఫ్రికాలో స్థావరాలు ఏర్పాటు చేసుకుని ఇతర దేశాల్లో దాడులకు కుట్రలు చేస్తున్నారని నిఘా వర్గాల ద్వారా తెలిసిందని పేర్కొంది.

# హనుమాపురం సబ్ స్టేషన్‌లో అర్ధరాత్రి అగ్నిప్రమాదం



యాదాద్రి భువనగిరి : జిల్లాలోని భువనగిరి మండలం హనుమాపురం సబ్ స్టేషన్ లో అర్ధరాత్రి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారమందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది పోలీసుల సహకారంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఇందుకు భువనగిరి 1, ఆలేరు 1 ఫైర్ ఇంజన్లను ఉపయోగించి దాదాపు రెండు గంటలు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. షార్ట్ సర్క్యూట్ తోనే ఘటన జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# జారండ్ సీఎంకు కొత్త చిక్కులు.. మంత్రి పదవులపై కాంగ్రెస్‌లో లొల్లి



జారండ్ నూతన సీఎం చంపాయ్ సోరెన్‌కు కొత్త చిక్కులు వచ్చిపడ్డాయి. మంత్రి పదవులపై కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో ముసలం పుట్టింది. ప్రస్తుతం క్యాబినెట్ బెర్తులు దక్కించుకున్న నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తొలగించి వారి స్థానంలో తమకు అవకాశం ఇవ్వాలని మరో 8 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు తమ సమస్యను పార్టీ హైకమాండ్‌కు వినిపించేందుకు ఆ 8 మంది ఎమ్మెల్యేలు ఢిల్లీకి చేరుకున్నారు. జారండ్‌లో గత అసెంబ్లీ ఎన్నికల అనంతరం జేఎంఎం, కాంగ్రెస్ సంకీర్ణ సర్కారు ఏర్పాటయ్యింది. జేఎంఎం చీఫ్ హేమంత్ సోరెన్ నేతృత్వంలో ఏర్పాటైన సర్కారులో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆలంగీర్ ఆలం, రామేశ్వర్ ఓరాన్, బన్నా గుప్తా, బాదల్ పత్రలేఖ్‌లకు మంత్రి పదవులు దక్కాయి. అయితే ఇటీవల భూకుంభకోణం కేసులో జారండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేయడంతో.. ఆయన పదవికి రాజీనామా చేశారు.దాంతో జేఎంఎం సీనియర్ నేత చంపాయ్ సోరెన్ నూతన సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అయితే నూతన ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ తరఫున నలుగురు పాత మంత్రులకే మళ్లీ మంత్రి పదవులు ఇవ్వాలని పార్టీ హైకమాండ్ నిర్ణయించింది. దీనిపై మిగతా 8 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో తమ సమస్యను హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఢిల్లీకి చేరుకున్నారు. తాము తమ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కలిసి సమస్యను చెప్పుకుంటామని తెలిపారు. ఢిల్లీకి బయలుదేరే ముందు మాజీ సీఎం హేమంత్ సోరెన్ సోదరుడు, రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చేరిన బసంత్ సోరెన్‌ను కలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ అసంతృప్తిని తెలియజేశారు. మరోవైపు అసంతృప్త కాంగ్రెస్ ఎమ్మెల్యేల కంటే ముందే జార?ండ్ సీఎం చంపాయ్ సోరెన్, ఆ రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ రాజేశ్ ఠాకూర్ కూడా ఢిల్లీకి వెళ్లారు.

# మనీష్ తివారీ కాషాయ పార్టీలో చేరిక వార్తలపై ఎంపీ కార్యాలయం కీలక వ్యాఖ్యలు



కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ బీజేపీలో చేరుతారనే ప్రచారంపై ఎంపీ కార్యాలయం ఆదివారం స్పందించింది. ఈ వార్తలు నిరాధారమని తోసిపుచ్చింది. కాంగ్రెస్ ఎంపీ బీజేపీతో టచ్‌లో ఉన్నారని, కమలం గుర్తుపై ఆయన పంజాబ్‌లోని లుధియానా నుంచి పోటీ చేస్తారని ఊహాగానాలు ఊపందుకోవడంతో ఎంపీ కార్యాలయం ఈ వివరణ ఇచ్చింది.మనీష్ తివారీ తన నియోజకవర్గంలో పర్యటిస్తూ అక్కడి అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారని ఆయన కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. గత రాత్రి ఆయన కాంగ్రెస్ కార్యకర్త ఇంట్లో బస చేశారని తెలిపింది. మనీష్ తివారీ ప్రస్తుతం పంజాబ్‌లోని ఆనంద్‌సాహిబ్ పూర్ స్థానం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్ నాథ్, ఆయన కుమారుడు నకుల్, ఇతర ఎంపీలు రానున్న లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరతారనే ఊహాగానాల నడుమ మనీష్ తివారీ పేరు కూడా వినిపించింది. అయితే కమల్ నాథ్ కాషాయ పార్టీలో చేరే ప్రసక్తే లేదని, ఆయన బీజేపీలో చేరతారని కలలో కూడా ఊహించరని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ జితు పట్వారి పేర్కొన్నారు. అయితే కమల్ నాథ్‌కు రాజ్యసభ సీటు దక్కకపోవడంతో ఆయన కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్నారని చెబుతున్నారు.

# బయ్యారంలో దొంగల బీభత్సం.. ఏటీఎం కొల్లగొట్టి రూ.29 లక్షలు చోరీ




మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం లో దొంగలు బీభత్సం సృష్టించారు. బయ్యారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద గల జాతీయ రహదారి పక్కన ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలో శనివారం అర్ధరాత్రి దొంగలుచోరీకి పాల్పడ్డారు. ఏటీఎం పగులగొట్టి 29 లక్షల రూపాయల నగదును అపహరించినట్లు తెలుస్తున్నది.

ఉదయం ఏటీఎంలో డబ్బులు డ్రా చేసేందుకుసుకు వచ్చిన వారు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలాన్ని సీఐ రవికుమార్, ఎస్ఐ ఉపేందర్ పరిశీలించారు. అనంతరం సీసీ ఫుటేజీని పరిశీలించారు. బ్లాక్ కారులో వచ్చిన ఆరుగురు నిందితులు గ్యాస్ కట్టర్ ఉపయోగించి చోరీకి ప్రయత్నించినట్లుగా పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. మహబూబాబాద్ నుంచి వచ్చిన క్లూస్ టీం వేలిముద్రలతో పాటు ఆనవాళ్లను సేకరించారు.

గత ఆరు నెలల క్రితం మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకులో సైతం దొంగలు చోరీకి యత్నించగా పాల్పడ్డ వారిని 24 గంటలు వ్యవధిలోపే పోలీసులు గుర్తించారు.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు వాళ్లకు మాత్రమేనా.. కేంద్రానికి మధ్యప్రదేశ్ హైకోర్టు నోటీసులు




ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లపై మధ్యప్రదేశ్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్థికంగా వెనుకబడిన జనరల్ కేటగిరీ కులాల వారికి మాత్రమే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు వర్తిస్తాయా..? అని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఇతర కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు వర్తించడం లేదని 'అడ్వకేట్స్ యూనియన్ ఫర్ డెమోక్రసీ అండ్ సోషల్ జస్టిస్' సంస్థ మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కేవలం జనరల్ కేటగిరీ అభ్యర్థులకే వర్తిస్తాయా..? లేదంటే ఇతర కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి కూడా వర్తిస్తాయా..? అనే విషయంలో స్పష్టత ఇవ్వాలంటూ చీఫ్ జస్టిస్ రవి విజయ?మలిమత్, జస్టిస్ విశాల్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఆరు వారాల్లో స్పందనను తెలియజేయాలని ఆదేశించింది. కాగా, ఇతర కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వర్తించడం లేదని, పేదలపై కులం పేరుతో ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని, ఈ రిజర్వేషన్‌లను రాజ్యాంగ విరుద్ధంగా భావించి కొట్టి వేయాలని పిటిషనర్‌లు కోర్టును కోరారు.

# బస్సు నడుపుతుండగా డ్రైవర్‌కు గుండెపోటు.. ఇబ్రహీంపట్నంలో తప్పిన పెను ప్రమాదం



రంగారెడ్డి : బస్సు నడుపుతుండగాన డ్రైవర్ గుండెపోటుతో స్టీరింగ్ పైన కుప్పకూలాడు. దేవరకొండ బస్ డిపోకు చెందిన బస్సు నల్లగొండ జిల్లా మల్లేపల్లి నుంచి హైదరాబాద్‌కు వస్తుండగా ఘటన జరిగింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం బొంగళూరు వద్ద జరిగిన ఘటనలో.. అనారోగ్యం పాలైన డ్రైవర్ శంకర్ నాయక్‌ను 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు. అయితే ఈ ఘటనలో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. ఛాతీలో నొప్పి వస్తుందని గమనించిన డ్రైవర్.. బస్సును రోడ్డు పక్కనే ఆపేశాడు. అనంతరం స్టీరింగ్‌పై కుప్పకూలాడు. శ్వాస తీసుకోవడంలో డ్రైవర్‌కు ఇబ్బంది తలెత్తింది. దీంతో ప్రయాణికులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి, ఆస్పత్రికి తరలించారు.

# పెళ్లి వేడుకకు హాజరైన వారిపై తేనెటీగల దాడి.. పలువురికి గాయాలు



భోపాల్: పెళ్లి వేడుకలో తేనెటీగలు గందరగోళం సృష్టించాయి. హాజరైన అతిథులపై తేనెటీగల గుంపు దాడి చేశాయి. దీంతో పలువురు గాయపడ్డారు. పరిస్థితి సీరియస్‌గా ఉన్నవారిని ఐసీయూలో అడ్మిట్ చేసి చికిత్స అందిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని గుణ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కస్తూరి గార్డెన్ హోటల్ రూఫ్‌పై తేనెపట్టులు ఉన్నాయి. దీంతో ఆ గార్డెన్‌లో జరుగుతున్న పెళ్లికి తేనెటీగలు అంతరాయం కలిగించాయి. వివాహ వేడకకు హాజరైన వారిపై తేనెటీగలు గుంపుగా దాడి చేశాయి. దీంతో పలువురు భయంతో అక్కడ పరుగులు తీశారు. తేనెటీగలు కుట్టడంతో 12 మంది గాయపడ్డారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న స్థానిక అధికారులు వెంటనే స్పందించారు. వైద్య బృందాలను అక్కడకు రప్పించారు. తేనెటీగలు కుట్టడంతో గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. కొందరిని ఐసీయూలో అడ్మిట్ చేసి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు ఈ సంఘటనపై ఆ హోటల్ మేనేజ్‌మెంట్ స్పందించింది. రూఫ్‌పై ఉన్న తేనెటీగల నివారణపై చర్యలు చేపట్టింది.

# రాష్ట్రంలో మరో 62 మంది డీఎస్పీల బదిలీ.. ఉత్వర్వులు జారీ చేసిన ప్రభుత్వం




హైదరాబాద్ : తెలంగాణ పోలీసు శాఖలో బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీగా డీఎస్పీలు, ఏఎస్పీలను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో 62 మంది డీఎస్పీలకు స్థానచలనం కలిగించింది. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో పలువురు ఏసీపీలను బదిలీ చేసింది. డీజీ ఆఫీస్‌లో వెయిటింగ్‌లో ఉన్న డీఎస్పీ లందరికీ పోస్టింగ్ ఇచ్చారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 300 పై చిలుకు డీఎస్పీలను బదిలీ చేసింది. అయితే, రాబోయే రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారుల బదిలీలు చేపట్టనున్నట్లు తెలుస్తున్నది.

# పూలను వండుదాం..



క్యాలి ఫ్లవర్ పువ్వులు వెన్నముద్దల్లా ఉంటాయి. సరిగ్గా వండితే గొంతులోకి రుచిగా జారుతాయి. తెలుగువారి వంట గదుల్లోకి లేటుగా వచ్చినా లేటెస్ట్ రెసిపీతో ఎప్పటికప్పుడు తన రుచిని చాటుకుంటూనే ఉంది ఈ పువ్వు. ఫైబర్ ఎక్కువగా ఉండే క్యాలీ ఫ్లివర్ ఆరోగ్య ప్రియుల పట్టికలో మొదటి వరుసలో ఉండాలి. ఈ ఫ్లవర్ ఫ్లేవర్స్‌ని ఎంజాయ్ చేయండి.

**పాప్‌కార్న్ క్యాలీఫ్లవర్ :** కావలసినవి: పంచదార– 4 టీ స్పూన్లుబీ ఉప్పు – టీ స్పూనుబీ కారం – టీ స్పూనుబీ పసుపు – టీ స్పూనుబీ ఉల్లి పొడి – అర టీ స్పూనుబీ వెల్లుల్లి పొడి – అర టీ స్పూనుబీ క్యాలీఫ్లవర్ – చిన్న పువ్వుబీ కుకింగ్ స్ప్రే – తగినంతబీ (ఇందులో పదార్థాలు సూపర్ మార్కెట్లలో కాని బేకరీలలో కాని దొరుకుతాయి).

**తయారీ:**ముందుగా అవెన్‌ను 400 డిగ్రీల ఫారెన్‌హీట్ దగ్గర వేడి చేసుకోవాలి బేకింగ్ షీట్ మీద అల్యూమినియం ఫాయిల్ వేయాలి ఒక పాత్రలో పంచదార, ఉప్పు, కారం, పసుపు, ఉల్లి పొడి, వెల్లుల్లి పొడి వేసి బాగా కలపాలి క్యాలీఫ్లవర్‌ను చిన్న చిన్న ముక్కలుగా తరిగి వేడి నీళ్లలో శుభ్రంగా కడిగి తడిపోయే వరకు నీడలో ఆరబెట్టాలి బేకింగ్ షీట్ మీద క్యాలీ ఫ్లవర్ తరుగు పల్చగా పరవాలి కుకింగ్ స్ప్రేను



అన్నిటి మీద తేలికగా స్ప్రే చేయాలి కలిపి ఉంచుకున్న మసాలాను వీటి మీద చల్లాలి సుమారు 30 నిమిషాలు అవెన్‌లో ఉంచి తీసి వేడివేడిగా అందించాలి.

**ఆలూ గోబీ :** కావలసినవి: నూనె – టేబుల్ స్పూనుబీ జీలకర్ర – టీ స్పూనుబీ వెల్లుల్లి రేకలు – 4బీ అల్లం తురుము – టీ స్పూనుబీ బంగాళ దుంపలు –2 (ఉడికించి తొక్క తీసి, పెద్ద పెద్దబీ ముక్కలుగా కట్ చేయాలి)బీ పసుపు – అర టీ స్పూనుబీ మిరప కారం – అర టీ స్పూనుబీ జీలకర్ర పొడి – టీ స్పూనుబీ కరివేపాకు – 2 రెమ్మలుబీ ఉప్పు – తగినంతబీ క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ కొత్తిమీర తరుగు – టీ స్పూను.

**తయారీ:** బాణలిలో నూనె వేడయ్యాక జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము వేసి వేయించాలి బంగాళ దుంప ముక్కలు వేసి బాగా కలపాలి పసుపు, కారం, జీలకర్ర, గరం మసాలా, ఉప్పు, కరివేపాకు, ఆరేడు నిమిషాలు మధ్యమధ్యలో కలుపుతుండాలి

క్యాలీ ఫ్లవర్, కొత్తిమీర తరుగు జత చేసి బాగా కలపాలి మూత పెట్టి పది నిమిషాలు ఉడికించి దింపేయాలి.

**క్యాలీఫ్లవర్ ఆవకాయ** కావలసినవి: క్యాలీఫ్లవర్ తరుగు – మూడు కప్పులుబీ ఆవాలు – ఒకటిన్నర టీ స్పూన్లుబీ మెంతులు – అర టేబుల్ స్పూనుబీ నిమ్మరసం – 2 టేబుల్ స్పూన్లుబీ కారం – 100 గ్రా.బీ నువ్వుపప్పు నూనె – పావు కేజీబీ పసుపు – పావు టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ వెల్లుల్లి రెబ్బలు – 10.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా కడగాలి ఉప్పు జత చేసిన నీళ్లు గోరు వెచ్చని నీళ్లలో క్యాలీఫ్లవర్ తరుగును సుమారు పది నిమిషాలు ఉంచాక, నీళ్లను వడకట్టాలి తడి పూర్తిగా పోయేవరకు క్యాలీఫ్లవర్‌ను నీడలో ఆరబెట్టాలి బాణలిలో నూనె పోసి కాగాక,



క్యాలీఫ్లవర్ తరుగు వేసి సన్న మంట మీద సుమారు ఐదు నిమిషాలు వేయించి, నూనె తీసి పక్కన ఉంచాలి (నూనెలోనే ఉంచితే ముక్కలు మెత్తబడిపోతాయి)

బాణలిలో నూనె లేకుండా మెంతులు వేయించి, చల్లారాక పొడి చేసి పక్కన ఉంచుకోవాలి ఆవాలను ఎండబెట్టి, మిక్సీలో వేసి మెత్తగా పొడి



చేయాలి పెద్ద పాత్రలో క్యాలీఫ్లవర్ ముక్కలు,



పక్కన ఉంచిన నూనె వేసి కలపాలి ఆవ పొడి,



మెంతి పొడి, కారం, ఉప్పు, పసుపు, మెత్తగా చేసిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి నిమ్మరసం వేసి మరోమారు కలపాలి తడి లేని జాడీలో నిల్వ చేసుకోవాలి (ఫ్రిజ్‌లోఉంచితే నెల రోజుల వరకు నిల్వ ఉంటుంది విడిగా ఉంచితే 15 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది) వేడివేడి అన్నంలో, కమ్మటి నెయ్యితో క్యాలీఫ్లవర్ ఆవకాయ అందిస్తే రుచిగా ఉంటుంది.

**ఉల్లిపాయ క్యాలీఫ్లవర్ సూప్** కావలసినవి: రౌండ్ బ్రెడ్ – 1 స్లైసుబీ వెన్న – 2 టేబుల్ స్పూన్లు (కరిగించాలి) సూప్ కోసంబీ ఉల్లి తరుగు – కప్పుబీ క్యాలీఫ్లవర్ తరుగు – కప్పుబీ వెల్లుల్లి రెబ్బలు –2 (సన్నగా తరగాలి)బీ బటర్ లేదా ఆలివ్ ఆయిల్ – 2 టేబుల్ స్పూన్లుబీ మైదా పిండి – టేబుల్ స్పూనుబీ ఉడికించిన కూరగాయల నీళ్లు (వెజిటబుల్ స్టాక్) – 2 కప్పులుబీ పాలు– కప్పు (చిక్కటివి)బీ కుంకుమ పువ్వు – చిటికెడుబీ ఉప్పు – తగినంతబీ మిరియాల పొడి – 2 టీ స్పూన్లు.

**బ్రెడ్ బౌల్ తయారీ:** బ్రెడ్ పై భాగంలో గుండ్రంగా కట్ చేసి బౌల్ మాదిరి చేసుకోవాలి

కరిగించిన బటర్‌ను బ్రెడ్ లోపలి భాగమంతా పూతలా పూయాలి అవెన్‌ను 350 డిగ్రీల దగ్గర ప్రీహీట్ చేసి, బ్రెడ్ బౌల్స్‌ను సుమారు 20 నిమిషాలు బేక్ చేయాలి.

సూప్ తయారీ: పాన్‌లో బటర్ లేదా ఆలివ్



ఆయిల్‌ను వేడి చేసి వెల్లుల్లి రెబ్బలు వేసి కొద్ది సేపు వేయించాలిఉల్లి తరుగు, క్యాలీఫ్లవర్ తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి మైదా పిండి వేసి బాగా కలపాలి వెజిటబుల్ స్టాక్ జత చేసి బాగా కలపాలి పాలలో కలిపిన కుంకుమ పువ్వు, ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలిపి, మరిగాక సన్నని మంట మీద సుమారు పది నిమిషాలు ఉంచితే సూప్ బాగా చిక్కబడుతుంది సూప్‌ను బ్రెడ్ బౌల్స్‌లో వేసి వేడివేడిగా అందించాలి. (బ్రెడ్ బౌల్స్ అవసరం లేదనుకుంటే, మామూలు పాత్రలో సూప్ సర్వ్ చేసుకోవచ్చు).

**క్యాలీఫ్లవర్ పరాఠా** కావలసినవి: క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ పచ్చి మిర్చి ముద్ద – టీ స్పూనుబీ ధనియాల పొడి – టీ స్పూనుబీ ఉప్పు –తగినంతబీ నూనె –తగినంతబీ గోధుమపిండి – 3 కప్పులు.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను చిన్నచిన్న ముక్కలుగా కట్‌చేసి, గోరువెచ్చని నీటిలో పది నిమిషాలు ఉంచి తీసేయాలి తగినన్ని నీళ్లు, ఉప్పు జత చేసి మెత్తగా ఉడికించాలి

పెద్ద పాత్రలో గోధుమ పిండి, ఉడికించిన క్యాలీఫ్లవర్, పచ్చి మిర్చి ముద్ద, ధనియాల పొడి, ఉప్పు వేసి చపాతీలా కలపాలి (అవసరమనుకుంటేనే నీళ్లు జత చేయాలి) పెద్ద నిమ్మకాయ పరిమాణంలో ఉండలు చేసి పక్కన ఉంచాలి ఒక్కో ఉండను పరాఠాలా జాగ్రత్తగా ఒత్తి, పెనం మీద వేసి రెండు వైపులా నూనె వేసి కాల్చాలి కుర్మాతో కాని, పెరుగుతో కాని తింటే రుచిగా ఉంటాయి.

**క్యాలీ ఫ్లవర్ 65 :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1 (మీడియం సైజుది)బీ కరివేపాకు – 3 రెమ్మలుబీ మైదా పిండి – 2 టేబుల్ స్పూన్లుబీ బియ్యప్పిండి – 1 టేబుల్ స్పూనుబీ కార్న్ ఫ్లోర్ – 1 టేబుల్ స్పూనుబీ మిరప కారం – 2 టీ స్పూన్లుబీ గరం మసాలా – ఒక టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ పసుపు – పావు టీ స్పూనుబీ అల్లం వెల్లుల్లి ముద్ద – రెండు టీ స్పూన్లుబీ నూనె – వేయించటానికి తగినంత.

**తయారీ:** ఒక పాత్రలో మైదా పిండి, బియ్యప్పిండి, కార్న్ ఫ్లోర్, మిరప కారం, గరం మసాలా, ఉప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద వేసి కొద్దిగా నీళ్లు జత చేసి కలపాలి క్యాలీఫ్లవర్‌ను శుభ్రం చేసి, చిన్న చిన్న ఫ్లవర్స్‌లా వచ్చేలా విడదీయాలి ఒక పాత్రలో నీళ్లు, పసుపు, కొద్దిగా ఉప్పు వేసి స్టౌ మీద ఉంచి కొద్దిగా వేడయ్యాక, విడదీసిన క్యాలీఫ్లవర్‌ను అందులో వేసి కొద్దిసేపు ఉడికించి తీసేసి, కలిపి ఉంచుకున్న పిండి మిశ్రమానికి జత చేయాలి స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, కొద్దికొద్దిగా తీసుకుంటూ నూనెలో వేసి బాగా వేగాక, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి కరివేపాకుతో అలంకరించి వేడివేడిగా సర్వ్ చేయాలి అన్నం, చపాతీలలోకి మాత్రమే కాదు, స్నాక్‌లా తిన్నా కూడా రుచిగా ఉంటుంది.

**క్యాలీ ఫ్లవర్ బోండా** కావలసినవి: క్యాలీ ఫ్లవర్ – అర కేజీ (చిన్న చిన్న పువ్వులుగా విడదీసుకోవాలి)బీ సెనగ పిండి – పావు కేజీబీ బియ్యప్పిండి – 50 గ్రా.బీ పచ్చి మిర్చి – 7బీ మిరప కారం – అర టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ నూనె – 2 టేబుల్ స్పూన్లు (పిండి కలుపుకోవటానికి)బీ జీలకర్ర – అర టీ స్పూనుబీ కొత్తిమీర తరుగు – 2 టేబుల్ స్పూన్లుబీ బేకింగ్ సోడా – పావు టీ స్పూనుబీ నీళ్లు – తగినన్నిబీ నూనె – వేయించడానికి తగినంత.

**తయారీ:** పచ్చి మిరపకాయలను శుభ్రంగా కడిగి మిక్సీలో వేసుకుని మెత్తగా చేసుకోవాలి జీలకర్ర జత చేసి మరోమారు మిక్సీ పట్టి, ఒక ప్లేటులోకి తీసుకోవాలి క్యాలీఫ్లవర్ తరుగును ఉప్పు వేసిన



గోరు వెచ్చని నీళ్లలో శుభ్రంగా కడిగి, మంచినీళు జత చేసి, స్టౌ మీద ఉంచి, కొద్దిగా ఉడికించాలి ఒక పాత్రలో సెనగ పిండి, బియ్యప్పిండి, ఉప్పు వేసి బాగా కలపాలి నూనె జత చేసి మరోమారు ఉండలు లేకుండా బాగా కలపాలి తగినన్ని నీళ్లు జత చేసి బజ్జీల పిండిలా కలుపుకోవాలి మిరప కారం, పచ్చిమిర్చి ం జీలకర్ర మిశ్రమం జత చేసి మరోమారు కలపాలి చివరగా కొత్తిమీర జత చేసి మరోమారు కలిపి, మూత పెట్టి, అరగంటసేపు పక్కన ఉంచాలి స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగనివ్వాలి కలిపి ఉంచుకున్న పిండికి బేకింగ్ సోడా జత చేయాలి

కొద్దిగా ఉడికించుకున్న క్యాలీఫ్లవర్ ముక్కలను బొండాల మాదిరిగా పిండిలో ముంచుతూ నూనెలో వేయాలి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి సాస్, కెచప్, చట్నీలతో సర్వ్ చేయాలి.(నూనెలో వేయించినవి తిన్న తరవాత మజ్జిగ తాగితే మంచిది. నూనె పదార్థాలకు మజ్జిగ విరుగుడుగా పనిచేస్తుంది)

**గోబీ మంచూరియా :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1బీ మైదా పిండి – కప్పుబీ కార్న్ ఫ్లోర్ – కప్పుబీ పచ్చి మిర్చి – 6బీ అల్లం తురుము – టీ స్పూనుబీ వెల్లుల్లి ముద్ద – టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ ఉల్లి తరుగు – కప్పుబీ ఉడికించిన బఠాణీ – కప్పుబీ సోయా సాస్ – టీ స్పూనుబీ అజినమోటో– అర టీ స్పూనుబీ నూనె– డీప్ ఫ్రైకి సరిపడాబీ ఉల్లికాడల తరుగు – పావు కప్పు.

**తయారీ:** ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా నీళ్లతో కడిగి చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి కొద్దిగా ఉడికించాలి మిక్సీలో పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి వేసి మెత్తగా చేయాలి

పెద్ద పాత్రలో క్యాలీ ఫ్లవర్ తరుగు, అల్లం వెల్లుల్లి



పచ్చిమిర్చి ముద్ద, ఉడికించిన బఠాణీ, ఉల్లి తరుగు, ఉప్పు వేసి బాగా కలపాలి

కార్న్‌ఫ్లోర్, మైదా పిండి వేసి పకోడీల పిండిలా కలపాలి (నీళ్లు పోయకూడదు)

బాణలిలో నూనె కాగాక క్యాలీఫ్లవర్ మిశ్రమాన్ని చిన్న చిన్న మంచూరియాలుగా వేసి దోరగా వేయించి కిచెన్ న్యాప్‌కిన్ మీదకు తీసుకోవాలి వేరొక బాణలిలో కొద్దిగా నూనె వేసి కాగాక వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము, పచ్చి మిర్చి తరుగు, ఉల్లి కాడల తరుగు వేసి వేయించాలి తయారైన మంచూరియాలను వేసి అన్నీ కలిసేలా కలుపుతుండాలి

చిన్న గిన్నెలో కొద్దిగా కార్న్‌ఫ్లోర్, తగినన్ని నీళ్లు వేసి పల్చగా పిండి కలిపి, బాణలిలోని మంచూరియాల మీద వేసి కలపాలి సోయాసాస్, అజినమోటో వేసి మరోమారు కలిపి రెండు నిమిషాలలో దింపేసి, టొమాటో సాస్‌తో సర్వ్‌చేయాలి.



# అజర్‌బైజాన్ - అర్మేనియా సంఘర్షణ

## 3వ ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందా....!

1988లో రష్యా విడిపోయిన తరువాత ఏర్పడిన రెండు స్వతంత్ర దేశాలైన అజర్‌బైజాన్ మరియు అర్మేనియా (ఆర్ట్సాక్ రిపబ్లిక్‌తో కలిసి)ల మధ్య వివాదాస్పద 'నగోర్నో – కరాబఖ్' సరిహద్దుల్లో ఆనాడు ప్రారంభమైన భీకర సైనిక సంఘర్షణ నేటి వరకు జరుగుతూనే ఉన్నది. ప్రస్తుతం అజర్‌బైజాన్ (దేశ జనాభా ఒక కోటి) పక్షాన టర్కీ, సిరియన్ ఆర్మీ, ఇరాన్ మరియు ఇజ్రాయిల్ దేశాలు అండగా నిలిచాయి. అదే విధంగా అర్మేనియా (దేశ జనాభా 3 లక్షలు) పక్షాన రష్యా మరియు సిరియన్ అర్మేనియన్లు అండగా ఉన్నారు. దీర్ఘకాలంగా రెండు దేశాల మధ్య సరిహద్దు వివాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల 27 సెప్టెంబర్ 2020 నుండి తీవ్ర ఘర్షణ మరోసారి నగోర్నా – కరాబఖ్ సరిహద్దు వద్ద ప్రారంభమైంది. యుద్ధ వాతావరణం తీవ్రరూపం దాల్చగా రెండు పక్షాలు వారి వారి దేశాల్లో మార్షల్ చట్టం అమలు చేస్తూ కర్ఫ్యూ విధించడం సంఘర్షణ తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఈ విషమ పరిస్థితిని గమనిస్తున్న ఐక్యరాజ్యసమితి రెండు దేశాలు సంఘర్షణ మార్గాన్ని వీడి, చర్చలను జరుపాలని సూచిస్తున్నది. నేడు అర్మేనియాలో 65,000 సైనికబలం మరియు అజర్‌బైగాన్‌లో 66,950 సైనికబలం ఉన్నది. 1988 నుండి నేటి వరకు ఇరుపక్షాలలో కలుపుకొని 40,000 వరకు ప్రాణ నష్టం జరగడం విచారకరం. ఈ తీవ్ర సంఘర్షణ వెనుక రష్యా – టర్కీ మరియు ఇరాన్ – ఇజ్రాయిల్‌ల మధ్యగల విభేధాల హస్తం కూడా ఉన్నదని అర్థం అవుతోంది. ఈ భీకర పోరులో రెండు దేశాలు అపార సైనిక నష్టాలను చవిచూచాయని తెలుతోంది. జూన్ 2020 నుండి రెండు పక్షాల మధ్య తీవ్ర యుద్ధం జరుగుతూ, అపార నష్టాలను మిగులుస్తోంది. ఇరు పక్షాలు హెవీ ఆర్టిలరీ, ఆర్మర్డ్ వార్‌ఫేర్, యుద్ధ ట్యాంకులు మరియు డ్రోన్ వార్‌ఫేర్‌లకు సర్వసన్నద్ధంగా ఉంచారని తెలుస్తున్నది. 27 సెప్టెంబర్ నుండి నేటి వరకు (04,అక్టోబర్) అజర్‌బైజాన్ మరియు అర్మేనియా పక్షం మధ్య భీకర పోరు జరుగుతూనే ఉంది. ఈ పోరులో అజర్‌బైగాన్ పక్షాన 2,290 మంది సైనికులు అమరత్వం పొందగా, 21 సాధారణ పౌరులు మరణించగా, 3,600 మంది గాయపడ్డారని అంచనా. దీనికి తోడుగా 247 యుద్ధ ట్యాంకులు, 13 యుద్ధ హెలీకాప్టర్లు, 11 ఎయిర్ క్రాఫ్టులు, 39 ఆర్మడ్ ఎక్విప్‌మెంట్ ధ్వంసం అయ్యాయి. అర్మేనియా పక్షాన 2,300 సైనికులు ప్రాణ త్యాగం, 14 మంది సాధారణ పౌరుల మరణాలు జరిగాయి. వీరితో పాటు 200 ట్యాంకులు, 110 మిలటరీ వాహనాలు, 228 ఆర్టిలరీ వ్యవస్థలు, 5 ఆయుధ కేంద్రాలు, 50 ఆంటీ–ట్యాంక్ వెపన్స్ మరియు 300 వాయు రక్షణ వ్యవస్థలు ధ్వంసం కావచ్చని తెలుస్తోంది. 1994 నిర్ణయం ప్రకారం కాల్పుల విరమణతో యుద్ధ వాతావరణం తాత్కాలికంగా సద్దుమనిగింది. అర్మేనియా జనాభా అధికంగా ఉన్న నగోర్నో–కరాబఖ్ సరిహద్దు ప్రాంతం అంతర్జాతీయ గుర్తింపు ప్రకారం అజర్‌బైజాన్ భూభాగమే అయినప్పటికీ ప్రస్తుతం ఆర్ట్సాక్ రిపబ్లిక్ అదీనంలో ఉన్నది. ఈ భూభాగం కోసం మూడు దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య సంఘర్షణలు తరుచుగా జరుగుతూనే ఉన్నాయి. ఐరాస అంతర్జాతీయ మధ్యవర్తిత్వం కూడా సమస్యకు సరైన పరిష్కారాన్ని చూపలేక పోయింది. కాలక్రమంలో పలు మార్లు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి 2016 మరియు జూన్ 2020ల్లో అజర్‌బైగాన్ – అర్మేనియా పక్షాల మధ్య సరిహద్దుల్లో తీవ్ర సంఘర్షణలు జరిగాయి. ఈ వివాదాలను ఆసరాగా చేసుకొని టర్కీ, సిరియా, ఇరాక్ మరియు గ్రీస్‌లు తమ స్వార్థ ప్రయోజనాలతో అగ్నికి ఆజ్యం పోస్తూనే ఉన్నాయి. అర్మేనియా దేశానికి పరోక్షంగా అమెరికా మద్దత్తు ఉందంటున్నారు.

ఈ దేశానికి ఆయుధ సరఫరా చేసే దేశాలుగా చైనా, ఇండియా, ఉక్రేన్, గ్రీస్, సెర్బియా, జోర్డన్‌లు ఉన్నాయి. అజర్‌బైగాన్‌కు ఆయుధ సరఫరా చేసిన దేశాలలో ఇజ్రాయిల్, టర్కీ, కెనడా, జెక్ రిపబ్లిక్, బెలారస్ లాంటివి ఉన్నాయి. అజర్‌బైజాన్ ముస్లిం దేశంగా మరియు అర్మేనియా క్రిస్టియన్ దేశంగా పేరును పొందాయి. పరిమాణంలో రెండు దేశాలు చాలా చిన్నవిగా కనిపించినప్పటికి, వీటి మధ్య భీకర పోరు ఇలాగే కొనసాగితే ప్రపంచ దేశాలు తటస్థ స్థితిని వీడి ఏదో ఒక పక్షం చేరాల్సి రావచ్చు. అదే జరిగితే యుద్ధ తీవ్రత పెరుగుతూ, 3వ ప్రపంచ యుద్ధం జరిగే అవకాశం కొట్టిపారేయలేమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందిగ్ధ స్థితిలో అంతర్జాతీయ సమాజం, ముఖ్యంగా ఐరాస సకారాత్మక చొరవతో సరిహద్దు వివాదాలను పరిష్కరిస్తూ, విశ్వశాంతిని నెలకొల్పే ప్రయత్నాలు సఫలం చేయాలని ఆశిద్దాం.

# ముప్పు ముంగిట వన్యప్రాణులు

వన్యప్రాణులు ముప్పు ముంగిట మనుగడ సాగిస్తున్నాయి. వాటికి సహజ ఆవాసాలైన అడవులను స్వార్థపరులైన మనుషులు ఆక్రమించుకుంటూ ఉండటంతో అవి ఆవాసాన్నే కాదు, అర్ధంతరంగా ఆయువునూ కోల్పోతున్నాయి. గడచిన యాభయ్యేళ్ల కాలంలో భూమ్మీద మనుషుల జనాభా రెట్టింపును మించి పెరిగింది. ఇదే కాలంలో వన్యప్రాణుల జనాభా మూడింట రెండు వంతులకు పైగా తగ్గిపోయింది. కొన్ని జాతుల వన్యప్రాణులు పూర్తిగా కనుమరుగైపోయాయి. ఇంకొన్ని అంతరించిపోయే దశలోకి చేరుకున్నాయి. ఇదే రీతిలో వన్యప్రాణులు మరింతగా కనుమరుగైతే, పర్యావరణ సమతుల్యత దారుణంగా దెబ్బతిని, ఆ పరిస్థితి మనుషుల మనుగడకే ముప్పుగా మారే ప్రమాదం లేకపోలేదు.

వన్యప్రాణుల మనుగడకు సంబంధించి ఇటీవల విడుదలైన 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్' నివేదిక ఆందోళన కలిగించేదిగా ఉంది. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) ఇంటర్నేషనల్, జువాలాజికల్ సొసైటీ ఆఫ్ లండన్ సహకారంతో 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్'%--%2020 తన నివేదికను రూపొందించింది. భూగోళంపై నివసించే సమస్త వన్యప్రాణులనూ ఇందులో లెక్కలోకి తీసుకోకపోయినా, వెన్నెముక గల 4000 వేల వన్యజంతువుల జాతులను పరిగణనలోకి తీసుకుంది. వీటి సంఖ్య 1970 నాటితో పోల్చితే 2016 నాటికి సగటున 68 శాతం మేరకు తగ్గిపోయింది. వ్యవసాయ విస్తరణ, అడవుల నరికివేత పెరగడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తినట్లు 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్' వెల్లడించింది. కోట్లాది సంవత్సరాలుగా భూమిపై మనుగడ సాగిస్తున్న వన్యజీవులు కేవలం అర్ధశతాబ్ది వ్యవధిలోనే ఈ స్థాయిలో తగ్గిపోవడమంటే, ఈ పరిణామాన్ని రెప్పపాటు కాలంలో సంభవించిన మార్పుగా పరిగణించాలని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జనరల్ మార్కో లాంబెర్టిని అభిప్రాయపడ్డారు.

**బార్బరీ లయన్, బాక్ట్రియన్ ఒంటె**

**ఎందుకు ఈ పరిస్థితి..?** గడచిన అర్ధశతాబ్ది కాలం లోనే వన్యప్రాణుల సంఖ్య ఇంత దారుణంగా తగ్గిపోవడానికి కారణాలు చాలానే ఉన్నాయి. ఇదే కాలంలో మనుషుల జనాభా రెట్టింపును మించి పెరిగింది. మనుషుల వినిమయం అంతకు మించి పెరిగింది. డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇంటర్నేషనల్ చెబుతున్న ప్రకారం%--% భూమికి గల తన సహజ వనరుల పునరుత్పాదక శక్తితో పోలిస్తే, 1970 సంవత్సరానికి ముందు వరకు మానవుల పర్యావరణ అడుగుజాడలు తక్కువగానే ఉండేవి. అందువల్ల మనుషులు అటవీ సంపదను వాడుకుంటూ వచ్చినా, అప్పట్లో అంతగా ఇబ్బంది ఉండేది కాదు. ఇప్పుడైతే మనుషులు భూమికి గల సహజ వనరుల పునరుత్పాదన సామర్థ్యానికి మించి ఒకటిన్నర రెట్లు ఎక్కువగా సహజ వనరులను ఇష్టానుసారం వాడేసుకుంటున్నారు.

గడచిన యాభై ఏళ్లలో భారీగా పెరిగిన పరిశ్రమలు అడవులను, గడ్డిభూములను వ్యవసాయ క్షేత్రాలుగా మార్చేయడం గణనీయంగా పెరిగింది. దీనికి తోడు పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యం, తరచుగా అడవుల్లో చెలరేగుతున్న కార్చిచ్చులు వన్యప్రాణులను వేగంగా హరించేస్తున్నాయి. ప్రస్తుతం భూమిపైనున్న స్థలభాగంలో మూడోవంతు, మంచినీటి వనరుల్లో నాలుగింట మూడువంతులు కేవలం ఆహార ఉత్పాదన కోసమే వినియోగమవుతున్నాయి. మనుషులు మనుగడ సాగిస్తున్న భూమిపై ఈ పరిస్థితి ఉంటే, సముద్రాల పరిస్థితి మరీ దారుణంగా మారింది. సముద్రాల్లోని మత్స్యవనరులను మనుషులు వినియోగించుకోవాల్సిన దాని కంటే 75 శాతం అదనంగా వినియోగించుకుంటున్నారు.

**కరీబియన్ మాంక్ సీల్, టాస్మానియన్ టైగర్**

కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణం భూమిపైనున్న వన్యప్రాణులు కొన్ని ప్రాంతాల్లో మరింత వేగంగా కనుమరుగైపోతున్నాయి. ముఖ్యంగా మధ్య అమెరికా, దక్షిణ అమెరికా ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. ఈ ప్రాంతాల్లో గడచిన యాభై ఏళ్లలో వన్యప్రాణుల సంఖ్య ఏకంగా 94 శాతం మేరకు తగ్గిపోయింది. ఇలాంటి పరిణామం కచ్చితంగా మన ప్రపంచంపై ప్రభావం చూపుతుందని లాంబెర్టిని హెచ్చరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న నలభై స్వచ్ఛంద సంస్థలు, విద్యా పరిశోధన సంస్థలు వేర్వేరుగా జరిపిన అధ్యయనాల్లోని సమాచారాన్ని క్రోడీకరించుకుని, 'లివింగ్ ప్లానెట్' తన నివేదికలోని సమాచారాన్ని సవరించుకుని, ఇటీవలే దానిని విడుదల చేసింది. ఈ నివేదికను 'ద నేచర్' జర్నల్ ప్రచురించింది. ఇందులో వన్యప్రాణుల పరిరక్షణ కోసం ప్రపంచ దేశాలన్నీ తక్షణమే చేపట్టవలసిన చర్యలను కూడా సూచించింది. "ఈ పరిస్థితిపై మనం తక్షణమే స్పందించాలి. జీవ వైవిధ్యం నాశనమవుతున్న వేగంతో పోల్చుకుంటే, ప్రభుత్వాలు చేపడుతున్న చర్యల వల్ల మొదలైన జీవ వైవిధ్య పునరుద్ధరణ వేగం చాలా తక్కువగా ఉంటోంది. ఇక ఏమాత్రం జాప్యం చేసినా మానవాళి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. జీవ వైవిధ్యాన్ని తిరిగి యథాస్థితికి తీసుకురావాలంటే కొన్ని దశాబ్దాల కాలం పట్టవచ్చు" అని 'లివింగ్ ప్లానెట్' అధ్యయనంలో పాల్గొన్న పరిశోధకుడు డేవిడ్ లీక్లీర్ ఆందోళన వ్యక్తం చేశారు.

**వేటాడి చంపేస్తున్నారు** అరుదైన వన్యప్రాణులను సైతం వేటగాళ్లు వేటాడి చంపేస్తున్నారు. ఇదివరకటితో పోలిస్తే, మాంసం కోసం



వన్యప్రాణుల వేట గత యాభయ్యేళ్లలో గణనీయంగా పెరిగింది. సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఏటా 60 లక్షల టన్నుల వన్యప్రాణుల మాంసం అక్రమ మార్కెట్లకు తరలుతోంది. కేవలం బ్రెజిల్‌లోని అమెజాన్ అడవుల నుంచి 2 వేల కోట్ల డాలర్ల (రూ.1.47 లక్షల కోట్లు) విలువ చేసే వన్యప్రాణుల మాంసం ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి అవుతోంది. వ్యక్తిగత లగేజీల్లో దాచి ఇలా తరలిస్తుండగా పారిస్ ఎయిర్‌పోర్టులో ఏటా పట్టుబడే వన్యప్రాణుల మాంసం 260 టన్నుల వరకు ఉంటోంది. ఇక మిగిలిన అంతర్జాతీయ విమానాశ్రయాలకు, నౌకాశ్రయాలకు చేరుతున్న మాంసం ఏ పరిమాణంలో ఉంటుందో ఊహించుకోవాల్సిందే!

**ఇవి ఇప్పటికే అంతరించాయి** అడవుల నరికివేత, కార్చిచ్చులు, కాలుష్యం, వేట తదితర కారణాల వల్ల ఇప్పటికే చాలా వన్యప్రాణులు పూర్తిగా కనుమరుగై పోయాయి. గడచిన వందేళ్లలో దాదాపు 500 జాతులకు చెందిన జంతువులు, పక్షులు అంతరించిపోయాయి. గోల్డెన్ టోడ్ (బంగారు వన్నె కప్ప), రామచిలుకల జాతికి చెందిన కరోలినా పారాకీట్, కోడి జాతికి చెందిన హీత్ హెన్, కంగారు తరహా జాతికి చెందిన టాస్మానియన్ టైగర్, పెద్దపులుల్లో ఒక జాతి అయిన కాస్పియన్ టైగర్, కరీబియన్ మాంక్ సీల్, ఖడ్గమృగం జాతికి చెందిన వెస్టర్న్ బ్లాక్ రినో, పింటా ఐలాండ్ తాబేలు, సింహాల జాతిలో అరుదైన బార్బరీ లయన్, షోంబర్క్ జింకలు వంటివి గత వందేళ్లలోనే ఉనికిలో లేకుండా పోయాయి.

**క్లౌడెడ్ చిరుతపులి, పంగోలిన్** భారత్‌లో వన్యప్రాణుల పరిస్థితిగడచిన శతాబ్ద కాలంలో మన భారత్‌లో కూడా కొన్ని జంతువులు పూర్తిగా కనుమరుగైపోయాయి. వాటిలో చిరుత జాతికి చెందిన ఇండియన్ చీతా, అడవి దున్నల జాతికి చెందిన ఇండియన్ అరోక్, సుమత్రా ఖడ్గమృగాలు, శివాతెరియం (దీనిని శివుడి వాహనంగా భావించేవారు) వంటి భారీ జంతువులు సైతం అంతరించిపోయాయి. భారత్‌లో నెలకొన్న పరిస్థితులు వన్యప్రాణుల మనుగడకు నానాటికీ ప్రమాదకరంగా మారుతున్నాయి. వన్యప్రాణుల పరిరక్షణ కోసం ప్రభుత్వం 1972లో వన్యప్రాణుల పరిరక్షణ చట్టాన్ని అమలులోకి తెచ్చినా, మాంసం కోసం, జంతు శరీర భాగాల కోసం వన్యప్రాణుల వేట జరుగుతూనే ఉంది.చట్ట ప్రకారం వన్యప్రాణుల వేట, తరలింపు వంటి చర్యలను శిక్షార్హమైన నేరాలుగా పరిగణిస్తున్నా, వేటగాళ్లు వీటిని బేఖాతరు చేస్తూ, యధేచ్ఛగా వన్యప్రాణులకు ముప్పు తెచ్చిపెడుతున్నారు. జీవవైవిధ్యం గల దేశాల్లో భారత్ ఒకటి. ప్రపంచంలోని 6.5 శాతం వన్యప్రాణులు భారత్‌లోనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా గల స్తన్యజీవుల్లో 7.6 శాతం, పక్షిజాతుల్లో 12.6 శాతం భారత్‌లో కనిపిస్తాయి. భారత్‌లో ఎక్కువగా వేటగాళ్ల బారిన పడుతున్న వాటిలో పెద్దపులులు, ఖడ్గమృగాలు, ఏనుగులు, నక్షత్ర తాబేళ్లు వంటివి ఉంటున్నాయి. చర్మం కోసం, పంజా, గోర్లు, ఇతర శరీర భాగాల కోసం వేటగాళ్లు పెద్దపులులను వేటాడుతున్నారు. చైనీస్ సంప్రదాయ వైద్యంలో పెద్దపులి శరీర భాగాలకు విపరీతమైన గిరాకీ ఉంది. దంతాల కోసం ఏనుగులను, కొమ్ముల కోసం ఖడ్గమృగాలను పొట్టన పెట్టుకుంటున్నారు. వీటిని గృహాలంకరణలుగా వాడటంపై రకరకాల నమ్మకాలు ప్రచారం ఉండటంతో వీటికీ గిరాకీ ఎక్కువగానే ఉంటోంది.

ఫెంగ్‌షుయి నమ్మకాల కారణంగా కొన్ని దేశాల్లో నక్షత్ర తాబేళ్లను పెంచుకుంటున్నారు. సాధారణంగా వీటిని సజీవంగానే విదేశాలకు తరలిస్తుంటారు చైనా, మలేసియా, ఇండోనేసియా వంటి దేశాల్లో పులులు, ఖడ్గమృగాల శరీర భాగాలకు విపరీతమైన గిరాకీ ఉండటంతో అక్రమ మార్గాల గుండా వీటిని తరలిస్తున్నారు. ఇదివరకటి కాలంలో అడవి జంతువుల వేట కోసం వేటగాళ్లు ఉచ్చులు, మామూలు తుపాకులు ఎక్కువగా వాడేవారు. ఇటీవలి కాలంలో భారీ జంతువులను వేటాడటానికి అధునాతనమైన తుపాకులతో పాటు కొందరు పశు వైద్యులు జంతువులకు శస్త్రచికిత్సలు చేసేటప్పుడు వాడే మత్తుమందులు, విషం సైతం వినియోగించి, జంతువులను మట్టుబెడుతున్నారని 'ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ ది కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయూసీఎన్) వెల్లడించింది. భారతీయ ఖడ్గమృగాలు (ఇండియన్ రినో) ఒకప్పుడు పాకిస్తాన్, భారత్, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ భూభాగాల్లో విరివిగా కనిపించేవి. ప్రస్తుతం వాటి సంఖ్య 2,500 లోపే ఉండటంతో అతి అరుదుగా మాత్రమే కనిపిస్తున్నాయి

## తెలంగాణ బాపుగా కేసీఆర్‌కు కొత్త ఇమేజ్

రగిలిస్తున్నారు. చావు నోట్లో తల పెట్టి తెలంగాణను సాధించిన కేసీఆర్ ను తెలంగాణ జాతిపితగా, బాపూ అని పిలవడం ఆయనకు మనం ఇచ్చే గౌరవమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చెప్పారు. తెలంగాణలో గతంలో కొండా లక్ష్మణ్ బాపూజీని మాత్రమే బాపూ అని పిలిచే వారు. కానీ ప్రస్తుతం ఆ బాపూ పేరును కేసీఆర్ కు కొత్తగా చేర్చారు.

## తెలంగాణ బాపుగా కేసీఆర్‌కు ఇమేజ్ తెచ్చే ప్రయత్నం

కేసీఆర్ 2001వ సంవత్సరం ఏప్రిల్ 7వతేదీన తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించారు. తెలంగాణ బతుకులు బొగ్గుబాయి, బొంబాయి, దుబాయి అన్నట్లు తయారైనయ్ అని తన వాక్చాతుర్యాన్ని ప్రదర్శించిన కేసీఆర్ ఓటమి అనంతరం, లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సరికొత్త రాజకీయ వ్యూహాలు పన్నుతున్నారు. గతంలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా నేతలు ఆయన్ను కలిసి పదవులు పొందేందుకు శుభాకాంక్షలు తెలిపేవారు. సీఎంగా ఉన్నపుడు కేసీఆర్ జన్మదినోత్సవాలు ప్రగతి భవన్ లో ఘనంగా జరిగేవి. కానీ ఈ సారి ఓటమి పాలవడంతో కేసీఆర్ ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు. కేసీఆర్ వేడుకలకు దూరంగా ఉన్నా, ఆ పార్టీ నేతలు మాత్రం మన తెలంగాణ బాపూ అంటూ ప్రచార హోరు సాగించారు. కేసీఆర్ బాపూ ప్రచారం శనివారం వాట్సప్, ఫోన్ కాల్స్ ద్వారా ముమ్మరం చేశారు. కరవు నేలను సిరుల మాగాణం చేసిన "తెలంగాణ బాపు" కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70 జన్మదినం సందర్భంగా ఆయన్ని విష్ చేసేందుకు ౦91 7070357070 ఫోన్ నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వండి, ధన్యవాదాలు అంటూ వాట్సాప్ ద్వారా శనివారం తెలంగాణ వ్యాప్తంగా వాట్సాప్ మెసేజులు వచ్చాయి. ఆ ఫోన్ నంబరుకు రింగ్ మిస్డ్ కాల్ చేస్తే చాలు వెంటనే "ప్రతీ తెలంగాణ బిడ్డకు పేరుపేరునా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను, కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను"అంటూ కేసీఆర్ తన వాయిస్ వినిపించారు.

## తెలంగాణ బాపు పేరుతో ప్రకటనలు

"కోట్ల మంది కలల తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన మహానాయకుడు, ఉద్యమ నేలను ఉద్యానవనంగా మార్చిన దార్శనికుడు, తెలంగాణ రాష్ట్ర గతిని మార్చి చరిత్ర లిఖించిన కార్యసాధకుడు మన తెలంగాణ బాపు కేసిఆర్ గారు." "బాపూ సబ్బండ కులాల ఆశాదీపం మీరు, సకల జనుల ఆకాంక్షల ఆలంబన మీరు, నిరాశా నిస్ప్రహలను తరిమే చైతన్యపు కాగడా మీరు, ఉషోదయాలకు తొలిపొద్దు మీరు, నాడు ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ తెచ్చింది మీరు" వాన్ గార్డ్ ఆఫ్ తెలంగాణ వెలుగు దివిటి కేసీఆర్ అంటూ "కుట్రలు, కుతంత్రాలకు, ప్రలోభాలకు లొంగని, జంకని తెలంగాణ పక్షపాతివి తెలంగాణ పితామహుడు మన తెలంగాణ జాతిపిత బాపూ" అంటూ బీఆర్ఎస్ నేతలు పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారు. కేసీఆర్ 70 వ జన్మదినం సందర్భంగా తెలంగాణ సెంటిమెంటును రగిల్చేలా, కేసీఆర్ ప్రతిష్ఠ పెంచేలా ఆడియో, వీడియో పాటల ద్వారా ప్రచారం సాగించారు. "ఉక్కు గుండెను ఒక్కసారన్నా తాకాలని ఉన్నదే. ఆ బక్కపల్చని పెయ్యి హత్తుకోవాలని ఉన్నదే ఆ నాటి గురుతులు ఒక్కొక్కటి ఏరుకొని రాశులు పోయాలని ఉన్నదే సావు అంచులకెళ్లి సాధించే రాష్ట్రాన్ని సారూ కేసీఆర్ చరితను తెలుసుకోవాలని ఉన్నదే మదినిండా తెలుసుకోవాలని ఉన్నదే" అంటూ పాటలను విడుదల చేశారు.

## తెలంగాణ జాతిపితగా గుర్తింపు వ్యూహం ఎందుకు.?

కేసీఆర్ పదేళ్ల పాలనపై, కాళేశ్వరం అవినీతి దందాపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ప్రజల్లో ఆయన ఇమేజ్‌ను పెంచేందుకు, తెలంగాణ బాపూగా ప్రచారం సాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేతగా బాపూగా ప్రచారం సాగిస్తూ బీఆర్ఎస్ నేతలు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. ప్రజలు సైతం కేసీఆర్‌ను బాపూగా పిలిచేలా ఫేస్‌బుక్, ట్విటర్ ఖాతాల్లో పార్టీ కార్యకర్తలు, శ్రేణులు పోస్టులు పెడుతున్నారు. కేసీఆర్ ఒక పార్టీ నాయకుడే కాదని, యావత్ తెలంగాణ సమాజానికి జాతిపిత బాపూ అని అంటున్నారు. ఈ ప్రచారం ముందు ముందు మరింత ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రచారం బీఆర్ఎస్‌కు ఎంత మేలు చేస్తుందో చూడాల్సి ఉంది.

## ప్రధాని అభ్యర్థిని ఎన్నుకున్న బీజేపీ

రాష్ట్ర శాఖ అధ్యక్షులు హాజరయ్యారు. రెండో రోజు సమావేశాల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సన్మానించారు బీజేపీ నేతలు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా ఆయనకు నిలువెత్తు పూలమాలను వేసి సత్కరించారు. మోదీజీకి జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. మోదీని తమ ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించారు. అనంతరం అమిత్ షా ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో 400 లోక్‌సభ స్థానాలను గెలవాలని టార్గెట్‌గా పెట్టుకున్నామని, దీన్ని అవలీలగా సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మోదీని మరోసారి ప్రధానిగా ఎన్నుకోవడానికి దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ముచ్చటగా మూడోసారి ఆయన ఈ దేశానికి నాయకత్వాన్ని వహిస్తారని చెప్పారు. ఇందులో ఎలాంటి సందేహాలు లేవని వ్యాఖ్యానించారు. ఈ 75 సంవత్సరాల్లో ఈ దేశం 17 లోక్‌సభ ఎన్నికలు, 22 ప్రభుత్వాలు, 15 మంది ప్రధానమంత్రులను చూసిందని, ఎప్పుడూ జరగని అభివృద్ధి మాత్రం మోదీ హయాంలోనే చోటు చేసుకుందని అమిత్ షా అన్నారు. ప్రతి రంగం అభివృద్ధి చెందిందని, ప్రతి వ్యక్తి అవసరాలను మోదీ ప్రభుత్వం తీర్చిందని చెప్పారు. ఈ 10 సంవత్సరాలలో మాత్రమే అది సాధ్యపడిందని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా.. ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని ఖతం చేసిందని ఆరోపించారు అమిత్ షా. అత్యంత అవినీతికరమైన కుటుంబ పాలనను ఈ దేశానికి అందించిందని విమర్శించారు. అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపులు, కులతత్వంతో ఇన్ని సంవత్సరాల పాటు పాలించారని ధ్వజమెత్తారు. దీన్ని నిర్మూలించి ఈ 10 సంవత్సరాలలో మోదీ ఎంతో అభివృద్ధిని సాధించారని ప్రశంసించారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. తన స్వార్థ ప్రయోజనాలు, అధికార వాంఛతో మూడోసారి అధికారంలోకి రావాలని అనుకోవట్లేదని అన్నారు. తన సొంత ఇంటి గురించి ఆలోచించి ఉంటే దేశంలో కోట్లాది మంది పేదలకు ఇళ్లు కట్టి ఉండేవాడిని కాదని అన్నారు. పేద పిల్లల భవిష్యత్తు కోసం తాను జీవితాన్ని త్యాగం చేశానని చెప్పారు. కోట్లాది మంది మహిళలు, పేదలు, యువత కంటోన్న కలలను సాకారం చేయాలనే లక్ష్యంతో తాను పని చేస్తోన్నానని, అదే తన ప్రధాన సంకల్పం అని అన్నారు. ఈ 10 సంవత్సరాల పదవీ కాలంలో ఎలాంటి మచ్చ తనపై లేదని, 25 కోట్ల మంది ప్రజలను దారిద్ర్య రేఖ నుంచి బయటకు తీసుకురావడం తాను సాధించిన విజయంగా చెప్పారు మోదీ. గుజరాత్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పని చేశానని, వరుసగా రెండుసార్లు ఈ దేశానికి ప్రధాని అయ్యానని మోదీ గుర్తు చేశారు. ఇప్పటికైనా విశ్రాంతి తీసుకోవాలంటూ కొందరు పెద్దలు తనను సూచిస్తోన్నారని వ్యాఖ్యానించారు. ఛత్రపతి శివాజీని స్ఫూర్తిగా తీసుకుని అవిశ్రాంతంగా పని చేయదలచుకున్నానని పేర్కొన్నారు. మూడోసారి అధికారంలో వచ్చిన తరువాత మానభంగాల వంటి తీవ్రమైన నేరాలకు ఉరి శిక్షను తప్పనిసరి చేస్తామని ప్రకటించారు ప్రధాని మోదీ. ఇలాంటి ఆకృత్యాలకు వేగంగా అడ్డుకట్ట వేయడానికి అవసరమైన వ్యవస్థను రూపొందిస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించాలంటూ ఎర్రకోట మీదుగా నినదించిన మొట్టమొదటి ప్రధానిని తానేనని గుర్తు చేశారు.

## వారి నిర్ణయాలను, అనుభవాలను ముందుకు తీసుకెళ్తాం

రోడ్డును చంద్రబాబు ప్రతిపాదన చేశారన్నారు. దాన్ని కొనసాగిస్తూ వైఎస్ ఓఆర్ఆర్‌ను పూర్తి చేశారని చెప్పారు. త్వరలోనే రీజనల్ రింగు రోడ్డును తీసుకొస్తామని రింగ్ రోడ్డు చుట్టూ ట్రైన్ సదుపాయం కూడా తీసుకు రాబోతున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర మొత్తం అభివృద్ధి చెందేలా ప్లాన్ చేసినట్లు తెలిపారు. '2050 మెగా మాస్టర్ ప్లాన్ ద్వారా ముందుకు వెళ్తామన్నారు. అర్బన్ తెలంగాణ, రూరల్ తెలంగాణను అభివృద్ధి చేస్తాం. ఫార్మా సిటీ కట్టలేదని కొంత మంది ఆరోపణలు చేస్తున్నారు.

అంతర్జాతీయ విమానాశ్రయం పక్కన ప్రమాదకర డ్రగ్ తయారీ కంపెనీ ఏర్పాటు సరైనది కాదు. ఫార్మాను మీరు సిటీలో ప్లాన్ చేస్తే మేము పల్లెలో ప్లాన్ చేస్తున్నాం. 10 నుండి 15 విలేజ్‌లలో ఫార్మాసిటీలను ప్లాన్ చేస్తున్నాం. ఒకే ప్రాంతంలో 25 వేల ఎకరాల్లో ఫార్మాసిటీని తీసుకొస్తే నగరం అంతా కలుషితం అవుతుంది. అపోహలకు ఎవరూ లోను కాకండి. రాజకీయంగా నాకు అవగాహన ఉంది. నిర్మాణంలో నిర్మాణ సంస్థలతో చర్చిస్తాం. మేము అంతకు మించిన అపర మేధావులమని నిర్ణయాలు తీసుకోబోం. అలా నిర్ణయాలు తీసుకుంటే మరో మేడిగడ్డ అవుతుంది. పరిపాలనపై నాకు కొంత సమయం కావాలి

. ఎవరు కూడా ఆందోళన చెందొద్దు. అవగాహన లేకుండా అనుమతులు ఇస్తూ సంతకాలు పెడితే మాజీ హెచ్ఎండిఏ డైరెక్టర్ బాలకృష్ణ పరిస్థితి వస్తుంది.' అని రేవంత్ రెడ్డి అన్నారు. ఫైర్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ కమాండ్ కంట్రోల్‌ను ప్రారంభించుకోవటం ఆనందంగా ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. ఫైర్ డిపార్ట్‌మెంట్ అనేది కేవలం అగ్ని ప్రమాదాలు కోసమే కాదని విపత్కర పరిస్థితుల్లో కూడా వీరు సేవలు అందిస్తారని చెప్పారు. ప్రాణాలకు తెగించి అందరి ప్రాణాలు కాపాడటంలో ఫైర్ డిపార్ట్‌మెంట్ కీలకమన్నారు. వేలాది నిర్మాణాలకు అనుమతులిచ్చే ఫైర్ డిపార్ట్‌మెంట్‌కి భవనం లేకపోవడం మంచిది కాదన్నారు. ఏ నగరంలో శాంతి భద్రతలు ఉంటాయో ఆ నగరం అభివృది చెందుతుందని రేవంత్ వ్యాఖ్యానించారు.

## మేడారం జాతరలో అన్నీ స్మార్ట్ సేవలే

జరగనుంది. గిరిజన జాతర మేడారం కు గిరిజనులతో పాటు గిరిజనేతర్లు మొక్కులు చెల్లించుకుంటారు వనదేవతలకు ప్రధాన ముక్కు బెల్లం. జాతరకు తరలివచే ప్రతి భక్తుడు ఎంతో కొంత అమ్మవార్లకు బంగారం (బెల్లం) మొక్కుగా చెల్లించుకావడంతోపాటు బంగారాన్ని పవిత్ర ప్రసాదంగా భావిస్తారు. అయితే జాతరకు రాలేని వారు భక్తులు వనదేవతల బంగారం పొందేందుకు దేవాదాయశాఖ ఆన్ లైన్ సేవలను ప్రారంబించింది.

దేవాదాయ శాఖ, ఆర్టీసీ కార్గో సౌజన్యంతో భక్తులకు ప్రసాదాన్ని అందిస్తున్నారు. ఈ సేవలను ఈ నెల 14 వ తేదీ నుంచి 25వ తేదీ నుంచి బుకింగ్ సేవలు కొనసాగుతాయి. ప్రసాదాన్ని పొందాలనుకునే వారు దేవాదాయ శాఖ వెబ్ సైట్ లోకి వెళ్ళే శ్రీ సమ్మక్క సారలమ్మ ప్రసాదం అనే ఆప్షన్ లోకి వెళ్లి బుక్ చేసుకోవచ్చు. అంతే కాకుండా ఆర్టీసీ కార్గో పేటీఎంతో ఒప్పందం కుదుర్చుకుంది. పేటీఎం యాప్ ఓపెన్ చేసి ఈవెంట్ లోకి వెళ్ళగానే సమ్మక్క ప్రసాదం ఆప్షన్ ఉంటుంది. అందులో అడ్రస్, ఫోన్ నంబర్, మెయిల్ ఐడీ నమోదు చేయాలని ఆర్టీసీ కార్గో అసిస్టెంట్ మేనేజర్ పవన్ కుమార్ తెలిపారు. వనదేవతల దర్శనానికి వీలుక మొక్కులు చెల్లించాలనుకునే భక్తుల కోసం దేవాదాయ శాఖ ఆన్ లైన్ సేవలను ప్రారంభించింది. దేవాదాయ శాఖ వెబ్ సైట్ లోకి వెళ్లి సమ్మక్క సారలమ్మ జాతర బంగారం సేవ ఆప్షన్ లోకి వెళ్లి బరువుతో పాటు కిలో కు 60 రూపాయలు చెల్లించాలని మేడారం ఈఓ రాజేంద్రం చెప్పారు. ప్రసాదం పొందాలనుకునే వారు ఆర్టీసీ కార్గో, మీసేవ, పోస్టల్ శాఖ నుంచి పొందవచ్చని ఆయన తెలిపారు.

## జనం మళ్లీ చొక్కాలు మడతేసి, చంద్రబాబు కుర్చీ మడతపెట్టాలి

పథకాలన్నీ కొనసాగాలంటే మళ్లీ వైసీపీనే రావాలని జగన్ అన్నారు. ఈ క్రమంలోనే టీడీపీ, జనసేనపై సీఎం జగన్ సెటైర్లు వేశారు. సైకిల్ ఎప్పుడూ బయట, తాగేసిన టీ గ్లాస్ ఎప్పుడూ సింక్‌లోనే ఉండాలన్న జగన్ ఫ్యాన్ ఎప్పుడూ ఇంట్లోనే ఉండాలంటూ విపక్షాలపై సెటైర్లు వేశారు. ఇదే సమయంలో చంద్రబాబు సూపర్ సిక్స్ మీద విమర్శలు చేశారు. ఎగ్గొట్టేవాడు 10 రూపాయల వడ్డీ అయినా ఇస్తానని అంటాడన్న జగన్ మానిఫెస్టో మాయం చేసి హామీలు ఎగ్గొట్టే బాబు కేజీ బంగారం ఇస్తాను అంటారంటూ ఎద్దేవా చేశారు. చంద్రబాబు చేసేవన్నీ మోసాలే, చెప్పేవన్నీ అబద్ధాలేనని అన్నారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో రైతులకు గుర్తుకువచ్చే పథకం ఒక్కటైనా ఉందా అని ప్రశ్నించారు. అందుకే చొక్కా మడతేసి, కుర్చీ మడతపెట్టి చీపుర్లతో టీడీపీని ఊడ్చేయాలని పిలుపునిచ్చారు. ప్రసంగం ప్రారంభంలో ఉవ్వెత్తున తరలివచ్చిన జన సందోహాన్ని ఉద్దేశించి జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. జిల్లాల విభజన తర్వాత రాయలసీమకు జల సముద్రం వస్తే సిద్ధం సభతో రాయలసీమకు జనసముద్రం వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో యుద్ధం జరగబోతోందన్న జగన్ ఈ యుద్ధం, మాట ఇచ్చి నిలబెట్టుకున్న వైసీపీకి మాటతప్పటమే అలవాటుగా ఉన్న పెత్తందార్లకు మధ్యన జరుగుతున్న యుద్ధంగా అభివర్ణించారు. ఇదే సమయంలో తన పేరు చెబితే గుర్తుకు వచ్చే ఒక్క పథకాన్ని అయినా చెప్పాలంటూ చంద్రబాబుకు సవాల్ చేశారు. తాము ఇచ్చిన మాట నెరవేర్చామని అందుకే వైనాట్ 175 అంటూ ఎన్నికలకు వెళ్తున్నామన్నారు. ఇక పొత్తుల గురించి కూడా జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు." వైఎస్సార్‌సీపీ మీ అందరి పార్టీ. మాకు ఏ పార్టీతోనూ పొత్తు లేదు. ప్రజలతోనే మా పొత్తు. జగన్ మార్క్ ప్రతీ సామాజిక వర్గంలోనూ కనిపిస్తున్నప్పుడు చంద్రబాబుకు ఎందుకు ఓ?టు వేయాలని నేను అడుగుతున్నా. ప్రజలకు మంచి చేయలేనప్పుడు ఇన్ని పొత్తులు ఎందుకయ్యా చంద్రబాబు అని అడుగుతున్నా. సైకిల్ తొయ్యడానికి ప్యాకేజీ స్టార్ ఎందుకని అడుగుతున్నా. జగన్ ప్రతీ ఇంటికి మంచి చేశాడు, ప్రతీ సామాజిక వర్గానికి మంచి చేశాడు, ప్రతీ పేదవాడు గుండెల్లో పెట్టుకున్నాడు.. అందుకే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. తన నడక కోసం అటో కర్ర ఇటో కర్ర ఎందుకు జగన్‌కు జనబలం లేకుంటే చంద్రబాబుకు పొత్తులెందుకు.?" అంటూ జగన్ ప్రశ్నించారు.

## డ్వాక్రా మహిళలకు సర్కారు శుభవార్త

ప్రజలు తమపై ఉంచిన నమ్మకం మేరకు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడపటానికి ప్రత్యేక కృషి చేస్తామని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐటీడీఏ పాలక మండలి సమావేశాలు సమయానికి నిర్వహించలేదని మండిపడ్డారు. పాలకమండలి సమావేశాలు ఉన్నాయని తెలియడంతో మంత్రులందరూ హుటాహుటిన వచ్చారన్నారు. గిరిజనులకు సమస్యలను త్వరితగతిన తీర్చేందుకు అధికారులు చొరవ చూపాలని సమావేశంలో సూచించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు.

## సీఎం రేవంత్‌కు చేతనైతే కొడంగల్‌కు మెడికల్ కాలేజ్ తేవాలి

ఉందన్నారు.

### కాంగ్రెస్ ఏం చేయనుందో ఒక్క ముక్కా చెప్పలేదు..

అసెంబ్లీలో ఎంతసేపూ గత ప్రభుత్వం (బీఆర్ఎస్ ప్రభుత్వం) ఏం చేసింది ? అని ప్రశ్నించారు. కానీ అంతకన్నా ఏం మెరుగ్గా చేస్తాం అన్నది కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పకపోవడం విచారకరం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలకు సంబంధించి బడ్జెట్ లో సరిపడా కేటాయింపులు లేవని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. 72 రోజులలోనే గ్యారంటీల అమలు సాధ్యం కాదని బడ్జెట్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తేల్చిచెప్పిందన్నారు. మేడిగడ్డలో మూడు పిల్లర్ల కుంగుబాటును భూతద్దంలో చూపి గత ప్రభుత్వ తొమ్మిదిన్నరేళ్ల పాలనను బద్నాం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

### అందుకే హరీష్ రావుకు అడ్డంకులు

అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యులు అడిగే ప్రశ్నలకు హరీష్ రావు జవాబులు చెప్పడాన్ని కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తట్టుకోలేకపోయారని అందుకే అడుగడుగునా అడ్డంకులు సృష్టించారని విమర్శించారు. సాంప్రదాయాలకు భిన్నంగా ఇరిగేషన్ చర్చకు ఇతర శాఖల మంత్రులు స్పందించడం విడ్డూరంగా ఉందన్నారు. 15 నెలల కిందట హిమాచల్, 8 నెలల కిందట కర్ణాటకలో, 72 రోజుల కిందట 10, 5, 6 గ్యారంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమలులో విఫలమయిందని నిరంజన్ రెడ్డి ఆరోపించారు.

### మళ్లీ మొదలైన కరెంట్ కోతలు

'తెలంగాణ ప్రాంతంలో తొమ్మిదేళ్ల తర్వాత తిరిగి కరంటు కోతలు మొదలయ్యాయి. మూడెకరాలకు మించి రైతుబంధు ఇంత వరకూ ఇవ్వలేదు. రైతుభరోసా అమలు చేస్తారా ? చేయరా ? ఇచ్చిన మాట ప్రకారం ఎకరాకు రూ.15 వేలు ఎప్పటినుంచి ఇస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేయాలి. కాళేశ్వరాన్ని అడ్డు పెట్టుకుని హామీల అమలును తప్పించుకునే ప్రయత్నంలో కాంగ్రెస్ ఉన్నది. ప్రభుత్వం మీ చేతిలోనే ఉన్నది. కాళేశ్వరంపై అత్యున్నతస్థాయిలో విచారణ జరిపించండి. ఏ చర్చకైనా, విచారణకైనా బీఆర్ఎస్ సిద్ధమని' నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

### రైతులకు అన్యాయం చేయవద్దు

బీఆర్ఎస్ మీద కక్ష్యతో రైతులకు వచ్చే నీళ్ల విషయంలో అన్యాయం చేయవద్దు అని కాంగ్రెస్ నేతలకు సూచించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు కింద ఉన్న రిజర్వాయర్లు, టన్నెళ్లను వాడుకునేందుకు అవకాశం ఉందని, ప్రభుత్వం ఈ విషయాలు పరిశీలించాలన్నారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ల సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టత లేదన్నారు. వాటి పేర్లు మారుస్తారా, లేక ఏం చేస్తారో అర్థం కావడం లేదన్నారు. ఆలేరు మెడికల్ కళాశాల కొడంగల్ కు తరలించడం పద్ధతికాదని, చేతనైతే కొత్త మెడికల్ కళాశాల కొడంగల్ లో పెట్టాలని సవాల్ విసిరారు. వెనకబడ్డ కొడంగల్ అభివృద్ధిని మేము ఖచ్చితంగా స్వాగతిస్తామన్నారు. వనపర్తి రాజులు కట్టిన సరళాసాగర్ ప్రాజెక్టు నిజాం రాజులు కట్టారని నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటారు. శబరి నదికి తెలంగాణకు, కాళేశ్వరానికి అస్సలు సంబంధం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలన్న దుగ్ధతో మంత్రులు, కాంగ్రెస్ సభ్యులు ఏం మాట్లాడుతున్నారోనంటూ మండిపడ్డారు.

### కాంగ్రెస్ నేతల భౌగోళిక పరిజ్ఞానానికి దండాలు

'తెలంగాణ ప్రతి ఇంచు మీద కేసీఆర్ గారికి అవగాహన ఉన్నది. అందుకే గత పదేళ్లలో తెలంగాణను అభివృద్ధి చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు మీద ప్రజలకు ప్రభుత్వం జవాబు చెప్పాలి.

రైతుబంధు, రైతుభీమా, నీళ్లు, కరంటు, వరి ధాన్యం, పంటల కొనుగోళ్లు, వరి ధాన్యం క్వింటాలుకు రూ.500 బోనస్ పై ఖచ్చితంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం. వరి ధాన్యానికి రూ.500 బోనస్ విషయంలో మాటతప్పితే విడిచిపెట్టేది లేదని' బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## పెళ్లి కోసం ఉరేగింపుగా బయలుదేరిన వరుడు.. మార్గ మధ్యలో పోలీస్ పరీక్షకు హాజరు



లక్నో: పెళ్లి కోసం ఊరేగింపుగా బయలుదేరిన వరుడు మార్గమధ్యలో ఒక చోట ఆగాడు. అక్కడి సెంటర్‌లో నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ పరీక్షకు హాజరయ్యాడు. (%స్త్రతీశీశీఎ%'%ం దీఝుతీఫ్ హ్శీజూాచ్ జుఇఝుఎ జవత్తీవ%) దీంతో అతడి అంకితభావం పట్ల పోలీస్ అధికారులు, సిబ్బంది ఆశ్చర్యపోయారు. ఆ వరుడ్ని వారంతా ప్రశంసించారు. ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. ప్రశాంత్ యాదవ్ వివాహం ఆదివారం సాయంత్రం జరుగనున్నది. దీంతో తన బంధువులతో కలిసి ముధారి నుంచి బండాకు ఊరేగింపుగా బయలుదేరాడు. అయితే మార్గ మధ్యలోని మహోబా వద్ద కానిస్టేబుల్ పరీక్షా కేంద్రం ఉంది. దీంతో తలపాగాతో పెళ్లి దుస్తుల్లో ఉన్న ప్రశాంత్ ఆ పరీక్షా కేంద్రం వద్ద పెళ్లి ఊరేగింపును ఆపాడు.

లోనికి వెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచాడు. కానిస్టేబుల్ నియామకం కోసం నిర్వహించిన పరీక్షకు హాజరయ్యాడు. కాగా, వరుడు ప్రశాంత్ తీసుకున్న ఈ నిర్ణయానికి ఆ పరీక్షా కేంద్రం వద్ద ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది ఆశ్చర్యపోయారు. పోలీస్ కావాలన్న అతడి అంకితభావం, లక్ష్యం పట్ల చిత్తశుద్ధికి ముగ్ధులయ్యారు. వరుడి గెటప్‌లో ఉన్న ప్రశాంత్‌ను ప్రశంసించిన కొందరు పోలీస్ అధికారులు అతడితో ఫొటోలు దిగారు. మరోవైపు దేశానికి సేవ చేయాలన్నది తన లక్ష్యమని వరుడు ప్రశాంత్ తెలిపాడు. అలాగే జీవిత ఆశయాలను సాధించే అవకాశాల విషయంలో ఎప్పుడూ రాజీ పడవద్దని సూచించాడు. వేడుకల కంటే జీవితంలో స్థిరపడేందుకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో ముఖ్యమని అన్నాడు. అందుకే సాయంత్రం తన పెళ్లి జరుగాల్సి ఉండగా మార్గ మధ్యలో ఉన్న పరీక్షా కేంద్రానికి హాజరై కానిస్టేబుల్ పరీక్ష రాయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పాడు.

## కరీంనగర్ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో శిశువు మాయం



కరీంనగర్ : కరీంనగర్ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో శిశువు మాయమైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బావుపేట్‌కు చెందిన నిర్మల అనే గర్భిణికి నెలలు నిండడంతో మూడు రోజుల క్రితం ఆస్పత్రిలో చేరింది. ఆదివారం ఉదయం పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. నిర్మల భర్త మనోజ్ రామ్.. పసిబిడ్డ వద్ద బంధువును ఉంచి బయటకు వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి పసిపాప అదృశ్యమైంది. దీంతో నిర్మల దంపతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే ఓ మహిళ పసిబిడ్డను ఎత్తుకెళ్లిన దృశ్యాలు ఆస్పత్రి ముందున్న సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఆ ఫుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బీహార్‌కు చెందిన మనోజ్ రామ్, నిర్మల బతుకుదెరువు కోసం బావుపేటకు కొన్నేండ్ల క్రితం వచ్చారు. బావుపేట వద్ద గ్రానైట్ క్వారీస్‌లో రామ్ దంపతులు కూలీలుగా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇక పసిబిడ్డ అదృశ్యం కావడంతో వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

## హైదరాబాద్‌లో వింత దొంగతనం.. అసెంబ్లీ సాక్షిగా మ్యాన్ హోల్స్ దొంగతనం



హైదరాబాద్ : హైదరాబాద్‌లో వింత దొంగతనం జరిగింది. ఆఖరికి మ్యాన్ హోల్స్‌పై ఉన్న మూతలను కూడా వదలటం లేదు దొంగలు. గన్ పార్కులోని అమర వీరుల స్థూపం ముందు ఉన్న మూడు మ్యాన్ హోల్స్ పై మూతలను దొంగలు ఎత్తుకెళ్లారు. 30 కిలోల పైనే బరువు ఉన్న ఐరన్ మ్యాన్ హోల్స్ మూతలను అపహరించారు. ఈ ఘటనపై గన్‌పార్కు వద్ద ఉండే సెక్యూరిటీ సిబ్బంది సైఫాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో అధిక సీట్లు గెలుచుకుంటాం : డీకే శివకుమార్

కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఇచ్చిన గ్యారంటీలన్నింటినీ అమలు చేశామని రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీకి ఓటర్లు పట్టం కడతారని ఆశిస్తున్నామని కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అన్నారు. ఆయన ఆదివారం బెంగళూర్‌లో జనస్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు. కర్నాటక ప్రజలు నిలకడైన తీర్పు వెల్లడిస్తారని, అసెంబ్లీ ఎన్నికల తరహాలో ఇప్పుడు వారు ఇంకా మెరుగైన రీతిలో ఓటు వేస్తారని వ్యాఖ్యానించారు. తాము అన్ని ఎన్నికల గ్యారంటీలను అమలు చేశామని, తాము ప్రజలకిచ్చిన వాగ్ధానాలను నిలుపుకున్నామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ మూడో సారి ప్రధానమంత్రి అవుతారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలను ప్రస్తావించగా ఎన్నికల ఫలితాలు రానివ్వండి ఏమవుతుందో చూద్దామని వ్యాఖ్యానించారు. కర్నాటకలో ఈసారి తాము మెరుగైన సీట్లు సాధిస్తామని కాంగ్రెస్ ఎంపీ డీకే సురేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. తాము హామీ ఇచ్చిన ఐదు గ్యారంటీలను అమలు చేశామని కర్నాటకలో అధిక సంఖ్యలో ఎంపీ సీట్లు దక్కించుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. మరోవైపు ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందని కర్నాటక సీఎం సిద్ధరామయ్య శనివారం ఆరోపించారు. తమ ప్రభుత్వం దేశానికి కర్నాటక తరహా ప్రభుత్వ అభివృద్ధి మోడల్‌ను అందించిందని అన్నారు.

# పండంటి బిడ్డకు జన్మనిచ్చిన టాలీవుడ్ సింగర్ గీతా మాధురి



టాలీవుడ్ స్టార్ సింగర్ గీతా మాధురి మరోసారి పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఫిబ్రవరి 10న పండంటి మగ బిడ్డకు జన్మను ఇచ్చినట్టుగా గీతా మాధురి ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రకటించింది. గీతా మాధురి సీమంతం వేడుక ఇటీవలే ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఇక సీమంతం రోజు అయితే 800 మందికి అన్నదానం కూడా చేసినట్లు సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్ అయ్యాయి. గీతాకు మొదటగా ప్రకృతి పుట్టగా.. ఈ సారి మగ బిడ్డకు జన్మను ఇచ్చింది. ఇక ఈ విషయం తెలుసుకున్న టాలీవుడ్ సినీ ప్రముఖులు గీతా, నందు జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

టాలీవుడ్ నటుడు నందు, గీతా మాధురి ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. 2014లో వీరి పెళ్లి జరుగగా.. 2019 పాపకు జన్మనిచ్చారు. ఇప్పుడు రెండోసారి మగ బిడ్డకు జన్మనిచ్చారు గీతామాధురి.

# 'సరిపోదా శనివారం' నుంచి వచ్చే శనివారం స్పెషల్ ట్రీట్




గత ఏడాది వచ్చిన హాయ్ నాన్న సినిమాతో మంచి హిట్ అందుకున్నాడు న్యాచురల్ స్టార్ నాని . ఇక ఈ సినిమా ఇచ్చిన జోష్‌తో తన ఫోకస్ అంతా నెక్ట్స్ ప్రాజెక్ట్ 'సరిపోదా శనివారం' వైపు మార్చేశాడు. నాని 31గా వస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక 'అంటే సుందరానికి' తర్వాత నాని వివేక్ కాంబో రిపీట్ అవుతుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్.ఈ సినిమా నుంచి వచ్చే శనివారం.. స్పెషల్ ట్రీట్ ఎదురుచూస్తోంది సిద్ధంగా ఉండండి. అంటూ మేకర్స్ రాసుకోచ్చారు. దీంతోపాటు ఒక పోస్టర్‌ను కూడా వదిలారు. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్ గా మారింది. మరి వచ్చే శనివారం ఏం అప్డేట్ వస్తుందో అని అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఎస్?జే సూర్య కీల పాత్రలో నటిస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది.

## ఫుడ్ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇస్తున్న

# చిరంజీవి భార్య సురేఖ




పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా సురేఖకు చిరంజీవి, రామ్ చరణ్‌తో పాటు సినీ ప్రముఖులు కూడా శుభాకాంక్షలు తెలుపుతున్న విషయం తెలిసిందే. కోడలు ఉపాసన కూడా సోషల్ మీడియా ద్వారా విషెస్ తెలుపుతూ.. 'అత్తమ్మాస్ కిచెన్' పేరుతో ఆన్‌లైన్ ఫుడ్ బిజినెస్‌లోకి అత్తమ్మ (సురేఖ) ఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించింది.అత్తమ్మ పుట్టినరోజు సందర్భంగా మా వ్యవస్థాపక వెంచర్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉంది. సంప్రదాయానికి అనుగుణంగా రుచి ఉన్న ఆ వంటశాలలో బంధాలు తరతరాలుగా నిర్మించబడతాయి. ఇప్పుడు మా వంటగది నుంచి మీ వద్దకు రెడీ మిక్స్ రూపంలో కొన్ని ఆహార ప్రొడక్ట్స్ వస్తున్నాయి.. మీరు కూడా మీ ఇంట్లోనే వాటిని ఆస్వాదించండి. అని ఉపాసన ఇన్‌స్టా వేదికగా రాసుకోచ్చారు.

ఇందులో ఉండే ఫుడ్ ప్రొడక్ట్స్ రెసిపీలన్ని మెగాస్టార్ సతీమణి సురేఖ చేసినవి కావడం విశేషం. కాగా.. ఈ ఫుడ్ ప్రొడక్ట్స్ అన్నీ %ఞ్ష్ట్రఋఎఋంఎఙఎష్ట్రవఅ.ఎశీఎ% వెబ్‌సైట్ ద్వారా అందుబాటులో ఉండనున్నట్లు ప్రకటించారు.

# ఆ పదం తొలగించండి..

## - సాయిధరమ్ తేజ్ సినిమాకు టీఎస్ న్యాబ్ నోటీసులు




మెగా కాంపౌండ్ హీరో సాయిధరమ్ తేజ్ – హీరోగా నటిస్తున్న 'గాంజా శంకర్' సినిమా పేరుపై వివాదం నెలకొన్నది. గాంజా శంకర్ – టైటిల్‌పై నార్కొటిక్ బ్యూరో ఆగ్రహం వ్యక్తంచేసింది. సినిమా పేరులో గంజాయి పదం తొలగించాలని సూచించింది. సినిమా పేరు మార్చాల్సిందేనంటూ చిత్ర యూనిట్‌కు టీఎస్ న్యాబ్ పోలీసులు నోటీసులు జారీచేశారు. మూవీ ట్రైలర్ కూడా యువతపై ప్రభావం చూపేలా ఉన్నదని, దానిని కూడా మార్చాలని ఆదేశించారు. సినిమాలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన అభ్యంతకరమైన దృశ్యాలుంటే ఎన్డీపీఎస్–1985 చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సినిమా ఆర్టిస్టులు, ఇతర సెలబ్రిటీలు సామాజిక బాధ్యతతో నడుచుకోవాలని నోటీసుల్లో పేర్కొన్నది. సినిమాల్లో గంజాయి, డ్రగ్స్‌ని ప్రోత్సహించే సన్నివేశాలు ఉంటే తొలగించాలని తెలిపారు. సినిమాల్లో గంజాయి, డ్రగ్స్‌ని ఎట్టిపరిస్థితుల్లో చూపెట్టవద్దని ఆదేశించారు.

# 'సేవ్ ది టైగర్స్' సీక్వెల్‌పై ఇంట్రెస్టింగ్ అప్‌డేట్

తెలుగు వెబ్ సిరీస్‌లలో వచ్చిన రీసెంట్ బెస్ట్ కామెడీ సిరీస్ 'సేవ్ ది టైగర్స్. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో వచ్చిన ఈ సిరీస్ రికార్డు వ్యూస్‌తో కామెడీ ఎంటర్‌టైనర్‌గా మంచి విజయాన్ని అందుకుంది. తేజ కాకుమాను దర్శకత్వం వహించిన ఈ సిరీస్ లో ప్రియదర్శి, అభినవ్ గోమటం, చైతన్య కృష్ణ, పావని, జోర్దార్ సుజాత, దేవయానిలు ప్రధాన పాత్రలను పోషించారు. ఇక ఈ సిరీస్ సీజన్ 2 ఎప్పుడు వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే వారి నిరీక్షణకు తెరదించుతూ పార్ట్ 2 అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్.'సేవ్ ది టైగర్స్' సీజన్ 2 ను త్వరలోనే హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. నిత్య జీవితంలో మగవారు ఎదుర్కొంటున్న సమస్యల ఆధారంగా ఈ వెబ్ సిరీస్ తెరకెక్కింది. పూర్తిగా కామెడీ టచ్‌తో వస్తున్న ఈ వెబ్ సిరీస్‌పై మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటించనున్నట్లు మేకర్స్ తెలిపారు.




# సినిమాల ఎంపికలో వారిని స్ఫూర్తిగా తీసుకుంటా: మృణాల్ ఠాకూర్



తెలుగులో తన అరంగేట్ర చిత్రం 'సీతారామం' ఎన్నో గొప్ప జ్ఞాపకాలను మిగిల్చిందని, ఆ సినిమాలోని సహ నటులు దుల్కర్ సల్మాన్, రష్మిక మందన్న ద్వారా కెరీర్‌కు సంబంధించిన ఎన్నో విషయాలను నేర్చుకున్నానని చెప్పింది కథానాయిక మృణాల్ ఠాకూర్. మరాఠీ, హిందీ చిత్రాల్లో నటించినా అంతగా గుర్తింపుకు నోచుకొని ఈ భామ 'సీతారామం' చిత్రంతో ఒక్కసారిగా అగ్ర నాయికల జాబితాలోకి చేరింది.ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళంలో ఈ అమ్మడికి భారీ అవకాశాలొస్తున్నాయి. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మృణాల్ ఠాకూర్ 'సీతారామం' సినిమా సంగతులను పంచుకుంది. 'రష్మిక మందన్న ఎనర్జీని చూస్తే నిజంగా ఆశ్చర్యమేస్తుంది. ఎన్ని గంటలు పనిచేసినా ఆమెలో అలసట కనిపించదు. ఇక పాత్రల ఎంపికలో ఆమె చాలా ప్రత్యేకం.'సీతారామం'లో అఫ్రిన్ వంటి క్యారెక్టర్ చేయాలంటే చాలా ధైర్యం కావాలి. ఆ పాత్రను ఆమె తప్ప మరెవరూ చేయలేరు' అంటూ పొగడ్తల్లో ముంచెత్తింది. దుల్కర్ సల్మాన్ గురించి మాట్లాడుతూ%ఞా%ఏ భాషలో మంచి పాత్ర దొరికినా వెంటనే ఒప్పుకోవడం సినిమా పట్ల ఆయనకున్న పాషన్‌కు నిదర్శనమని, ఏ జోనర్ చిత్రంలోనైనా ఆయన పర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉంటుందని పేర్కొంది. కెరీర్‌పరంగా తాను వారిద్దరిని స్ఫూర్తిగా తీసుకొని సినిమాలను ఎంపిక చేసుకుంటున్నానని మృణాల్ ఠాకూర్ చెప్పింది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో విజయ్ దేవరకొండ సరసన 'ఫ్యామిలీ స్టార్'చిత్రంలో నటిస్తున్నది. ఏప్రిల్ 5న ఈ సినిమా విడుదలకానుంది.

## చిన్నపిల్లలా భోరున ఏడ్చేసిన

# బాలీవుడ్ నటి నోరా ఫతేహీ.. ఎందుకంటే?



బాలీవుడ్ నటి నోరా ఫతేహి ఇటీవల ఓ ప్రమాదం నుంచి బయటపడింది. నటుడు విద్యుత్, నోరా జంటగా నటించిన 'క్రాక్' సినిమా షూటింగ్‌లో ఈ సంఘటన జరిగిందని ఆమె చెప్పుకొచ్చింది. ఓ యాక్షన్ సన్నివేశంలో రోప్ వల్ల ఆమెకు గాయాలయ్యాయి. 'అప్పుడేం జరిగిందో నాకు అర్థం కాలేదు. రోప్ గట్టిగా చుట్టుకుంది. బ్యాలెన్స్ కోల్పోయి నేను వెనక్కి పడిపోయాను.రోలర్ బ్లేడ్స్ ముందుకు కదలడం వల్ల గాయం పెద్దదే అయింది. ఆ క్షణం ఏమైపోతుందో అని భయపడ్డా' అని ఆనాటి సంగతిని పంచుకుంది నోరా. 'ప్రమాదం తర్వాత షూటింగ్ స్పాట్‌లో గంభీరంగా ఉండటానికి ప్రయత్నించా. కాసేపటికి చిన్నపిల్లలా భోరున ఏడ్చేశా' అని గుర్తు చేసుకుంది. ఆదిత్య దత్ దర్శకత్వంలోని 'క్రాక్' ఈనెల 23న విడుదల నుంది.

# స్టిల్ట్‌లో నిర్మాణాలు

# చర్యలు తీసుకోని అధికారులు

- పత్రికలో కథనాలు వచ్చిన స్పందించని జోనల్ కమిషనర్ పంకజ
- జిహెచ్ఎంసి నిబంధనలు గాలిలో కలుపుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది
- కాప్రా సర్కిల్ అధికారులకు మామూళ్లు ఇస్తే నో రూల్స్.?
- నోటీసులు ఇచ్చి కూల్చివేతలకు ముందుకు రాని అధికారులు






















కాప్రా (ప్రశ్న న్యూస్) కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోతుంది. అక్రమ నిర్మాణాలపై పత్రికలో కథనాలు వచ్చిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటే లంచాలు భారీ స్థాయిలో వసూల్ చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కమల నగర్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. స్టిల్ట్ లో దుకాణాలు ఏర్పాటు చేసిన అధికారులు ఇప్పటివరకు కూల్చివేతలు చేయకపోవడం వెనక లంచాలే కారణమని స్థానికులు మండిపడుతున్నారు. స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినప్పుడు నోటీసులు జారీ చేశాము కూల్చివేతలు చేస్తామంటూ చెప్పడం తప్ప ఇప్పటివరకు కూల్చివేసిన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమలానగర్ వార్డు కార్యాలయం వద్ద పక్కింటి నెంబర్ 1-7-43/125 మహేష్ నగర్ లో స్టిల్ట్ లో పార్కింగ్ ఏర్పాటు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు ఏర్పాటు చేయడంతో పాటు అక్రమ అంతస్తులు వేయడం జరిగిందని ఇదేవిధంగా కమల నగర్ లోని ఎదురింటి నెంబర్ 1-7-165 ముందు స్టిల్ట్ లో దుకాణాలు ఏర్పాటు చేశారని అక్రమంగా అంతస్తులు వేశారని పలుమార్లు పత్రికలో కథనాలు వచ్చిన ఇప్పటివరకు కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చి వేయకుండా అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు కూల్చివేతలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## అక్రమ నిర్మాణాలపై జోనల్ కమిషనర్ నిర్లక్ష్యం..

కాప్రా సర్కిల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించవలసిన జోనల్ కమిషనర్ పంకజ మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. కాప్రా సర్కిల్ పరిధిలో చైన్ మెన్ లు, న్యాక్ ఇంజనీర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతుందని అక్రమ నిర్మాణాల వద్ద వీళ్ళ హవా నే నడుస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాల సమాచారం అధికారులకు ఇవ్వకుండా వీళ్లే మ్యానేజ్ చేస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అధికారుల దృష్టికి తీసుకురాకపోవడంతో పత్రికలో కథనాలు వచ్చే వరకు అధికారులకు ఏమీ తెలవకపోవడం విడ్డూరంగా మారింది. పలు పత్రికలో కథనాలు వచ్చిన జోనల్ కమిషనర్ పంకజా దృష్టికి తీసుకువెళ్లిన ఇప్పటివరకు కూల్చివేతలు కు ఆదేశాలు జారీ చేయకపోవడం వెనుక జోనల్ కమీషనర్ బాధ్యత రాహిత్యమని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైన కూల్చివేత్తలు చేస్తారో లేక అక్రమ నిర్మాణాలకు సై అంటారో వేచి చూడాలి.

# మోస్ట్ పాపులర్ సీఎంలలో యోగికి రెండో స్థానం..



హైదరాబాద్ (ప్రశ్నన్యూస్)దేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన ముఖ్యమంత్రులలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రెండో స్థానంలో నిలిచారు. మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేలో 51.3 రేటింగ్ తో యోగి రెండో స్థానంలో నిలవగా.. 52.7 శాతం ఓట్లతో ఒడిసా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ మొదటి స్థానం దక్కించుకున్నారు. వివాదరహితుడిగా పేరున్న నవీన్ పట్నాయక్ ను ఈ సర్వేలో ప్రజలు బెస్ట్ సీఎంగా తేల్చారు. ఇక, 48.6 శాతం ఓట్లతో అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ మూడో స్థానంలో ఉండగా.. నాలుగో స్థానంలో నిలిచిన గుజరాత్ సీఎం భూపేంద్ర పాటిల్ కు 42.6 శాతం ఓట్లు దక్కాయి. త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహాకు ఈ సర్వేలో 41.4 శాతం ఓట్లు దక్కాయి. ప్రజాదరణలో ఆయన ఐదో స్థానంలో ఉన్నారు. మాణిక్ సాహా తర్వాతి స్థానంలో 41.1 శాతం ఓట్లతో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, 40.1 శాతం ఓట్లతో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈ లిస్టులో ఆరు, ఏడో స్థానాల్లో నిలిచారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అర్విండ్ కేజ్రీవాల్ కు ఓటర్లు ఎనిమిదో స్థానం కట్టబెట్టారు. ఈ సర్వేలో కేజ్రీవాల్ కు కేవలం 36.5 శాతం మంది మాత్రమే ఓటేశారు. తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ 35.8 శాతం ఓట్లతో తొమ్మిదో స్థానంలో, 32.8 శాతం ఓట్లతో బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పదో స్థానంలో నిలిచారు.

# వజ్రపు తునకలా మెరుస్తున్న భూమి..

- ఫొటో తీసి పంపిన నోవా-సి లాండర్





అమెరికా(ప్రశ్నన్యూస్) చంద్రుడిపైకి అమెరికా పంపించిన తొలి ప్రైవేట్ ల్యాండర్ 'నోవా-సి' ప్రస్తుతం మార్గమధ్యంలో ఉంది. ఈ నెల 15న కేప్ కానవెరాల్ లోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్ 9 రాకెట్లు ఈ ల్యాండర్ ను అంతరిక్షంలోకి చేర్చాయి. అటుపై ల్యాండర్ చంద్రుడివైపు దూసుకెళుతోంది. ప్రయాణంలో ఈ ల్యాండర్ తీసి పంపిన ఫొటోలను అమెరికా కంపెనీ ఇనిషియేటివ్ మెషిన్ (ఐఎం) తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. భూమి వజ్రపు తునకలా మెరిసిపోతూ కనిపిస్తోందంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అంతరిక్షం నుంచి భూమి ఎలా కనిపిస్తుందనేది గతంలో చాలా ఫొటోలు చూసినా నోవా- సి పంపిన ఫొటోలు అద్భుతంగా ఉన్నాయని మెచ్చుకుంటున్నారు. నోవా-సి ల్యాండర్ ఈ నెల 22న చంద్రుడిపై దిగనుంది. అంతా అనుకున్నట్లు జరిగితే చంద్రుడిపై దిగిన తొలి ప్రైవేట్ ల్యాండర్ గా నోవా-సి, తొలి కంపెనీగా ఇనిషియేటివ్ మెషిన్స్ చరిత్ర సృష్టిస్తాయి. అంతేకాదు, 1972 తర్వాత చంద్రుడిపైకి అమెరికా పంపిన తొలి ల్యాండర్ గా ఇది రికార్డులకెక్కనుంది. చంద్రుడిపైకి మరోసారి మానవ సహిత వ్యోమనౌకలను పంపించాలని అమెరికా ప్రయత్నిస్తోంది. ఇందుకోసం ఆర్టెమిస్ మూన్ ప్రోగ్రామ్ ను చేపట్టింది. ప్రస్తుతం పంపించిన నోవా- సి ల్యాండర్ ఈ ప్రాజెక్టులో తొలి అడుగు అని నాసా శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# నంబర్ మారితే నుదిటిరాత మారుతుందా.?




## న్యూమరాలజిస్టుల భారీ మోసాలు

- అడ్డగోలుగా ప్రజలను దోచుకుంటున్న సంఖ్యాశాస్త్ర నిపుణులు
- సంఖ్యతో లైఫ్ స్టైల్ మారుతుందని కల్లి బొల్లి కబుర్లు
- పట్టించుకోని పోలీసు శాఖ, అధికార యంత్రాంగం
- ఫోన్ నెంబర్, బ్యాంక్ అకౌంట్ నెంబర్, వాహనాల నెంబర్ మార్పు అంటూ దోచుకోవడమే
- మీరు చేసుకున్న పెళ్లి రోజు బాగా లేదంటూ మళ్ళీ పెళ్లి చేస్తున్న వింత వైనం
- అక్రమంగా సొమ్ము సంపాదించి కుబేరులవుతున్న న్యూమరాలజిస్టులు

(తేజ వ్యాస్ బెస్త-ప్రశ్న న్యూస్ బ్యూరో)



సంఖ్యాశాస్త్ర నిపుణులు, న్యూమరాలజిస్టులు జోతిష్యం పేరిట అమాయకపు ప్రజలను నిలువున దోచుకుంటున్నారు ఆర్థికంగా చిత్తు చేస్తున్నారు. కేవలం తాము చెప్పినట్టు వింటే జీవితంలో రూ.కోట్ల కురిపిస్తామని నమ్మబలుకుతు కళ్ళముందే దర్జాగా మోసం చేస్తున్నారు.అంతటితో ఆగకుండా భార్యా భర్తల మధ్య గొడవలు ఉన్నా, కుటుంబ సభ్యుల మధ్య కలహాలు ఉన్నా, ఎలాంటి ఆర్థిక సమస్యలు, ఉద్యోగాభివృద్ధి, ఆస్తులు, ఇతర రంగాల్లో అభివృద్ధి జరగాలన్నా కేవలం తాము ఒక నంబర్ సూచిస్తామని అది పెట్టుకుంటే చాలు దశ మారుతుందని స్వీట్ గా నమ్మిస్తున్నారు. ఫలితంగా రూ. లక్షల కొద్ది రూపాయలను ఫీజులుగా దండుకుంటున్నారు. సెల్‌ఫోన్ నంబర్లు అన్నీ కలిపితే వచ్చే నంబర్‌ను తీసుకొని ఆ సంఖ్యా బలాన్ని బట్టి లక్కీ నంబర్‌ను చెబుతుంటారు. ఉదాహరణకు 9849123456 ఫోన్ నంబర్ అయితే 9+8+4+9+1+2+3+4+5+6 = 51 వచ్చేస్తుంది. ఇలా అన్ని నంబర్లు కలిపినవి కొన్ని నంబర్లు లక్కీ అని, వాటిని మీ మొబైల్ నంబర్‌గా పెట్టుకుంటే అదృష్టం కలిసి వస్తుందని సంఖ్యాశాస్త్ర నిపుణులు నమ్మిస్తుంటారు. అలాంటి వాటిలో తొలి నంబర్ 46 కాగా, మీ ఫోన్ నంబర్‌లో నంబర్లన్నీ యాడ్ చేస్తే 46 సంఖ్య వచ్చేలా ఇక వారికి తిరుగులేదని కొందరు నిపుణులు పగటి నాటకాలు ఆడుతున్నారు. ఈ నంబర్ 46 ఉన్న కొందరు ప్రముఖుల పేర్లు, సంస్థల పేర్లను కూడా చెప్తామని అంటున్నారు కొందరు న్యూమరాలజిస్టులు. మరోవైపు చరిత్రలో ప్రముఖులంతా 46 నంబర్ కలిగిన వారనేనని, 46 నంబర్ అంటే చరిత్ర సృష్టించడం ఖాయమని నమ్మిస్తుంటారు. అలా నమ్మి వచ్చిన వారిని నంబర్ మేమే ఇస్తామంటూ లక్షల్లో ఆర్థికంగా పూర్తిగా దోచుకుంటున్నారు. ఇదే కాకుండా బ్యాంకు నెంబర్ కూడా మార్చాలంటూ కొన్ని బ్యాంకులతో అంతర్గత ఒప్పందాలు చేసుకొని భారీగా డబ్బులు దోచుకుని బ్యాంకు నెంబర్లు మేము ఇస్తామంటూ వసూల్ దండ ప్రారంభించారు. మరో అత్యంత దారుణమైన విషయం ఏమిటంటే మీరు చేసుకున్న పెళ్లి రోజు సంఖ్యా బాగా లేదంటూ పిల్లలు పెద్దగా అయిన వారికి సైతం మళ్లీ పెళ్లి ముహూర్తాలు పెట్టి లక్షలు డబ్బు తీసుకుంటూ మళ్లీ పెళ్లిళ్లు చేయడం పరిపాటిగా మారింది. మనం ఏ పని చేయకున్నా కేవలం నంబర్ మార్చుకుంటే అభివృద్ధి ఎలా జరుగుతుందని తెలంగాణ విజ్ఞానవంతులు నిలదీస్తున్నారు. కేవలం డబ్బు సంపాదన కోసం న్యూమరాలజీ పేరుతో ప్రజలను ఎందుకు వంచిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. న్యూమరాలజిస్టుల పైన పోలీసులు దృష్టి సారించాలని యూట్యూబ్లో తప్పుడు ప్రచారాలు చేస్తూ దర్జాగా దోచుకోవడం ప్రారంభించారని డాక్టర్ల కంటే ఎక్కువ కన్సల్టింగ్ ఫీజులు తీసుకుంటూ ఎర్రని బట్టలు, తెల్లని బొట్లు పెట్టుకొని ప్రజలకు పంగనామాలు పెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదాయ పన్ను శాఖ అధికారులు న్యూమారాలజిస్ట అవినీతి సంపాదన పై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588